Regd No. H. 46 / M. 3813

102626

వెల ఒక అణా

మా ప్రచురణలు

గోలకొండ కవుల సంచిక ... నయా-హొ ఖ్యానము (ప్రాచీనులది) ... ఉచ్ఛ్వలవిహార నాటకము ... నిజాం రాష్ట్ర పరిపాలనం ... ధరలిన్ని వాటి తగ్గింపబడినవి, గోలకొండ పత్రికాలయం

గోలకొండపత్రిక

ప్రతి సోమ గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

హిందువుల పండుగలు
కర్త సు. ప్రతాపరెడ్డి
300 పుటలు ... వెల ౧ రూ॥ మాత్రమే.
మేనేజరు గోలకొండపత్రిక

సంపుటము ౧౬ ★ హైద్రాబాదు, దక్కన్. శా. శ. ౧౮౬౩ వృషనం॥ రమార్గశిర శు॥ ౧౩ (౨౭-౧౦-౧౯౪౧) సోమవారము సంచిక ౫౫

మాస్కోవద్ద స్థితి మరింత చెడినది

అమెరికాలో యుద్ధసామగ్రి ఉత్పత్తికి సమ్మెలవల్ల బాధ

రష్యా జర్మనీల యుద్ధము

[illegible]

రష్యావారి క్రొత్తరకపు టాంకుధ్వంసక యంత్రము

[illegible]

రష్యాలో బ్రహ్మాండమైన పన్ను

[illegible]

యూరపుఖండానికి నాజీలు తలపెట్టు క్రొత్త వ్యవస్థ

[illegible]

అమెరికాబొగ్గుగనులసమ్మె అంతమగుట

[illegible]

ఇట్లు ఈ సమ్మెల తరంగంలో ఇప్పుడు మెరీ నిష్టులసమ్మె ఒకటి ప్రారంభమైనది- [illegible]

వేరొంతమంది ఉద్వాసన

[illegible]

౨౭ వ తేదినాటి విశేషములు

[illegible]

లిబియాలో యుద్ధము

[illegible]

జపాను, అమెరికాల సంభాషణలు

[illegible]

౮ వ పేజీ చూడుడు

మళ్ళీ పెళ్ళి

మా ని కథ

శ్రీ వి. కె. శర్మ, బాల్యవివాహప్రచారక, ఓరియంటల్ మిషన్.

ఆధునిక ఈహ ప్రపంచంలో అన్నీ అడ్డే. అన్నీ అంతరాయాలే కలుగుతున్నాయి, పాపం కుసుమకు.

కుసుమ. నిజంగా కుసుమంలాగ కేఉంటుంది, పదునేడుసంవత్సరముల బాల వితంతువు. విశాలమైనసుదురు. పసిడినిగ్గులుదేరే, ఆమె దేహచ్ఛాయ, విరిచినకనుబొమ్మలు, చెంపకు చేరదేసి కన్నులు, అందమును పుణికించు ఆమె ముక్కు, ఉబ్బి మిసమిసలాడేబుగ్గలు, పాపం,ఇట్టిముక్కుపచ్చలారనిపిల్లకు, బాలవైధవ్యం కల్పించాడు భగవంతుడు.

కుసుమ తండ్రిగారి ఇంటియందే యింటచాకిరీ చేసి వైధవ్యభారంతో క్రుంగిపోతూ, జీవయాత్ర సాగిస్తున్నది. కుసుమ, యవ్వనపు వలలోపడి, ఆమెయవ్వనఫలం– అందుకోలేక ఆతురితుండున్న సుబ్బారావుఅనే యువకుడు కుసుమకోసం అనేకసార్లు ప్రయత్నించాడు, కాని సమయం చిక్కలేదు. ఒంటరిగాకనుపించితే. అడిగో, అడుగకో తన కామతృష్ణను తీర్చుకుందామని సమయమునకై వేచియున్నాడు.

ఒకరోజు కుసుమ, ఊరికిసమీపమునఉన్న చెరువుకు బిందె బుజానపెట్టుకొని వెళ్లుతోంది. అది కనిపెట్టి సుబ్బారావు ముందుగాపోయి ఒకచెట్టు కొమ్మమీద నక్కిఉన్నాడు. సాయంత్రం, చల్లనిపిల్లవాయువులు వీచుచున్నాయి. పక్షులు చెతకైవెడలివచ్చి తమతమగూండ్లకు చేరుకొంటున్నవి. ఆ చెరువుకు చుట్టుప్రక్కల రక్కసపొదలు చిన్న చిన్న తుప్పలు మొదలైనవిఉన్నవి. చెరువుకువెళ్లే త్రోవకిరుప్రక్కల చింతచెట్లు, మామిడిచెట్లు పహారాజవానులవలె నిలబడిఉన్నవి– మధ్యనుంచి కుసుమ నడిచివెళుతోంది.

అంతక్రితమే అక్కడ వేచియున్న, సుబ్బారావు–శరవేగంతో, చెట్టుదిగివచ్చి, వారంటు తెచ్చిన ప్రభుత్వ సేవకునివలె ఆమెను అడ్డగించి,

"కుసుమా–నీకోసం ఎన్నోసార్లు విశ్వప్రయత్నంచేశాను కాని అభాగ్యం అబ్బలేదు. నేటికి నేడు సమయం చిక్కినది– దా" అనేమాటలు అతనికి తెలియకుండానే అతనినోటినుండి వెలువడినవి, దురుద్దేశముతో ఆమెనుసమీపించి మీద చేయివేసినాడు కుసుమను సందేహపడక కొట్టుకోసాగింది–ఆమె బెదరిపోయిన మాదిరి బెదురుచూపులు చూస్తూ "అనవసరంగా మాట్లాడకు" ఒంటరిగా స్త్రీకనుపిస్తే పురుషునికి యిల్లాంటిదుర్బుద్ధి పుడుతుంది" అన్నది– "కుసుమా, ఇటుచూడు నీయవ్వనసౌందర్యాదులను భస్మీపటలంచేయకు– ఇదిగో చూడు ఆకోకిలఏమంటుందో! అదినన్ను ప్రోత్సహిస్తున్నదిచూడు–ఆ చిలిపిపిట్ట లెట్లా జంటగా కూర్చున్నవో ఆకొమ్మమీద!

అని కౌగిలించుకోబోయాడు– కుసుమ. వాని పురాణమంతా విన్నది. దానికి సమాధానంగా ఆమె అతనిచెక్కచెల్లున చపేటామాత్రం రుచిచూపించి. తప్పించుకొన్నది– దానితో మన్మథాగ్నికి మరింత ఆజ్యం పోసినట్లై కామతృష్ణనుచంపుకోలేక పోయాడు. ముఖం కందగడ్డ అయిపోయింది– కోపంతో "కుసుమా! ఇట్టిసమయంలో ఏంజేస్తే ఎవరువస్తారు!"అని అమాంతం బాహుబంధనంతో పశుబలాన్ని ప్రయోగించాడు–

పాపం, అబల!ఒక్కతె! ఏంచేస్తుంది! అయినా, ఏంచేయగలదు; తనకోమలహస్తాలతో పెనుగులాడుతోంది–చేరువనే పొలాన ఉన్న మనోహరం–యీఅలజడివిని పరుగుపరుగునవచ్చినాడు ఎదుట పశుకృత్యం గోచరించింది–తన బాహుబలంచేత సుబ్బారావుకి రెండుమూడు గండస్థలప్రహారాలు బహూకరించినాడు– అంతటితో ప్రణయతాపజ్వరంవదలి మనోహరాన్ని నిందించుకుంటూ ఎప్పటికైనా నీపని పట్టించాలని యింకా ఏవేవో గొణుక్కుంటూ ఇంటి తోవపట్టాడు సుబ్బారావు. కుసుమ, "మీరుచేసిన మహోపకారానికి నేనెంతయు కృతజ్ఞురాలను"అని తన ధన్యవాదాలు అందించింది ఆ పెద్దమనిషి మనోహరం. "ఇదీ ఒకత్యాగమా"అన్నాడు– కుసుమను మనోహరుని ఉత్తమగుణము చాలావచ్చినది–అతన్ని విందుచూపులతో చూచింది–ఇద్దరిచూపులు ఏవోగుసగుసలాడి నవ్వుకొన్నట్లుండిపోయినది–పొద్దు క్రుంగుతోంది–కుసుమ, చెవరికృతజ్ఞతతో లేగిన జూడులో నీరు బిందె నడుమునకుచేర్చి యింటికి వెళ్లింది.

మనోహరం తిరిగి యథాస్థానానికే వెళ్లాడు– మనోహరంకూడ కుసుమ యింటి వీధిలోనే ఉన్నాడు.

కుసుమా మనోహరులు తరుచు మాటుకుంటూయున్నారు ఒకరినొకరు– అప్పుడప్పుడు పరస్పరక్షేమవార్తలు విచారించుకొంటూ ఉండేవారు– ఆకొండలుతేరిన బాహువులు– వెనుకకువిరిచి దువ్విన క్రాఫు, విశాలమైన వక్షస్థలం– పసిడికొంతులు ప్రసరించేశరీరం, సాత్వికగత సౌష్ఠవముతో మనోహరం మనోహరుడు గా కనబడినాడు కుసుమకు,

మనోహరానికి చాలా ఆస్తిఉన్నది. తల్లిదండ్రులుగతించి కొంతకాలమైంది. అన్నదమ్ములు అంతకన్న లేరు. ఇంకను వివాహము చేసుకొనలేదు–యిరువదిసంవత్సరములు ఉంటవి ఆ ఊరిలో కల్లా ఆస్తిగలవాడు, ఉత్తముడని అనిపించుకున్నాడు–అతని ఆకారం సంపద గుణము చూచి చాలామంది కన్యలనిచ్చుటకై విచారించుకొనుచు వచ్చినారు–కాని మనోహరం ఆమాటనే తలపెట్టకపోయెను కుసుమకు ఆనాటినుండి మనోహరుడంటేచాలాఆనందం అదరం కలిగింది. ఆమెకు తెలియకుండానే ఆయానందం క్రమంగా ప్రేమలోకి పరిణమించుచూ వచ్చింది. మనోహరానికి కుసుమ సంపూర్ణయవ్వనసౌందర్యముకంటె ఆమె వర్తన, ఆమెవినీతమత. చాలా ఆకర్షణీయమైనవయ్యెను.

ఒకరోజు సాయంకాలం మనోహరం, కుసుమఇంటికివచ్చినాడు ఆమెఅన్నగారికోసం–అతను ఇంటివద్దలేరు–తండ్రి ఏదో పనిమీద గ్రామాంతరంవెళ్లాడు– కుసుమ ఒక్కతె లేసుఅల్లుతూకూర్చున్నది మనోహరంరాగానే లేచి. రండి కూర్చోండి"అని మర్యాదగా ఆహ్వానంచేసింది మనోహరం, అదిఅందుకుని కుర్చీలో కూర్చుని "మీఅన్నగారు ఉన్నారా" అన్నాడు. "లేరు. ఏదోపనిమీద పట్నంవెళ్లారు నేడోరేపో వస్తారు" అంది.

"మీనాన్నగారు ఎక్కడకు వెళ్ళారు?

"ప్రక్కగ్రామం వెళ్లారు రాత్రికివస్తారు," "అయితేకుసుమా ఇల్లంతా చిన్నపోయినట్లు, ఏదో తమాషాగాఉన్నదే."

"అవును మానాన్నగారు, మాఅన్నగారు ఊరికివెళ్లారు. సిన్నటిదాక మావదినె ఉండేది– ప్రొద్దుట నేఆవిడకూడా పుట్టింటికివెళ్లింది అందుచేతనే."

"ఓహో! అట్లనా......"

కుసుమ కొంచెంముఖమునుపైకెత్తి "ఆనాడు మీరు"చేసిన మహోపకారం త్యాగం సృష్టిలో తగ్గవిషయం."అన్నది.

"అ......దానికేంగానికుసుమా, నీవు అల్లికలో అరితేరినట్లున్నావే," అని భంగ్యంతరంగా అన్నాడు.

"అ...ఏమోలెండి......అన్నది కుసుమ–"

"కుసుమా నేనుఒక్కమాట చెప్పాలనుకొంటాను కోపపడవుకదా"అన్నాడు.

"అంతకన్ననా"అన్నది చిరునవ్వునవ్వుతూ.

"కుసుమా నీవు ఏమనాలోచించకపోతే పుష్పవతివివై విధిపశమున పల్లెటూరులో పుట్టి శాంకయ్యకడుపున జన్మించినావు"అన్నాడు

"ఏం అలాఅంటూరుఅండి."

"అబ్బే ఏ లేదు నీఅందచందాలకు....."

"మీకంటె అందకత్తెనా? అన్నది." చిరునవ్వుతో.

"కాదు. కుసుమా. నీవునిజంగా ఎంతో బాగుంటావు. పాపం బాల్యంలోనే యీగతికల్పించాడు భగవంతుడు" అన్నాడు.

అకేశమైన పొంగిపొర్లిపోతున్న దుఃఖమును అపుకోలేక పోతూంది. గతకృత్యములన్నియు ఒక్కసారి కండ్లకుకట్టినట్లు గోచరిస్తున్నాయి కుసుమకు. పమిటచెరగుకండ్లకు అడ్డంపెట్టుకొని దుఃఖాన్ని దిగమింగటానికి ప్రయత్నిస్తోంది కుసుమ. మనోహరానికి జాలివేసి ఎందుకు ఎత్తానా యీప్రసంగంఅని తనను నిందించుకుని "కుసుమా,అనవసరమైనప్రస్తావనఎత్తి నీహృదయాన్ని గాయపరిచాను క్షమించు"

....

"ఇట్టిసమయానఎవరైనా గాని మీనాన్నగారు గానివచ్చిఏమనుకుంటారు కుసుమా! ఇక నేనుయింటికివెళ్లుతాను "అని మనోహరం ఇంటికి వెళ్లాడు. పాపం కుసుమహృదయం ఎంత క్షోభిస్తోందో ఎంతతలమునకలౌతోందో అప్పుడుమన నిండుయౌవనవతియై తనయీడువాళ్లు సంతోషపడుతుంటే, నిర్వికారంగా కాపురాలుచేస్తుంటే తనుయీగతి అనుభవించటంఏమిటి? అనేకల్లా దుఃఖించుచు కూర్చున్నది.

మనోహరంకూడా, ఇంటికివెళ్లి చాలావిచారించాడు. ఎందుకుఎత్తానా, పాపం, ఎంతమథపడుతోందో! కుసుమ ఒట్టి అమాయకురాలు ఎంతగా విచారిస్తోందో! అని తహతహలాడాడు, మనోహరం.

అయిదారురోజులు గడిచాయి. కాలచక్రం తిరుగుతోంది. మనోహరం ఏదోపనిమీద కుసుమ ఇంటికివచ్చాడు. కుసుమపెరట్లో ముగ్గులు తోము తోంది. ఇంట్లోప్రవేశించి, ఇంట్లో ఎవ్వరులేనందున, సరాసరి దొడ్లోకి వెళ్లాడు అంట్లుతోముతూన్నకుసుమ చప్పుడువినగానే, దిగ్గునలేచి నిలబడ్డది.

"కుసుమా, మీఅన్నగారు యింకను రాలేదా" అన్నాడు.మునిమునివవ్వులు నవ్వుకుంటూ.చేతులు కడుక్కొని పమిటచెంగుతో తుడుచుకుంటూ, "ఇంకా రాలేదు అప్పుడే వస్తానన్నాడు." అన్నది.

"మీనాన్నగారు లేరల్లేఉన్నదే" అన్నాడు.

"అవునులేరు" అన్నది.

"నిలబడేఉన్నారు రండి." అనిలోపలకు పిలుచుకుపోయి కుర్చీలోకూర్చోమంది.

మనోహరుడు, కుర్చీలోఆసీనుడయ్యాడు,

కుసుమా......కాసినమంచినీరు తీసుకురా" అన్నాడు, అన్నాడనేచాలుగదాఅని, సిగ్గుపడుతూ వంటఇంట్లోకివెళ్లి మంచినీరుతీసుకువచ్చి యిస్తోంది. వారిఇద్దరిచూపులుకల్సుకున్నాయి. చెంబుయిస్తూంటే, యిద్దరిచేతులుకల్సుకున్నాయి, కుసుమకు ఒళ్లుపులకరించింది. ఇద్దరిచూపులుకల్సుకున్నాయి ఇద్దరిహృదయాలు కల్సుకున్నాయి–కృష్ణులుమటుమాయ విడిగాఉన్నారు. అప్రయత్నంగా మనోహర చేయి, కుసుమబుజంమీదపడ్డది– కుసుమకుభయంవేసింది. ఏదోక్రొత్తపనిని ఆచరించుచున్నట్లుయింది. యిద్దరినోటివెంబడిమాటలేదు. "కుసుమాఇలాఉంటే ఎవరైనావచ్చినాగాని అప్రతిష్ఠ" అన్నాడు

కుసుమనిట్టూర్పువిడిచి. మనోహరం ఇంటికి వెళ్లాడు.

కుసుమకుమరింతవ్యాకులం ఎక్కువైనది– యింకవిరహతాపం భరించలేకపోయింది.

మరునాడుసాయంకాలము మామూలుప్రకారం బిందెచంకనుపెట్టుకొని చెరువుకువెళ్లింది.నీళ్లుముంచుకొనిపుటలేదు మనోహరందగ్గరకు దగ్గరఉన్న పొలంలోకిపోయింది. అక్కడ ఎవ్వరులేరు– మనోహరంఒక్కడుఉన్నాడు. తనకోర్కెఫలించేదినంవచ్చిందని మురిసిపోయింది, సరాసరి మనోహరందగ్గరకువెళ్లింది. అతడు తనకళ్లను, నమ్మలేకపోయాడు.

అనుద్దాగా, "ఏంకుసుమాఇలావచ్చావు లోకం మాస్తుందేమో" అన్నాడు.

"ఏం పరవాలేదు." అన్నది.

అక్కడేచిన్న తాటాకులపాకఉన్నది– అందులో ఒకమంచముంచఉన్నది

ఇక్కడ యెవరయినామాస్తే బాగుండదు "దా, లోపలకువెళ్లుదాం." అన్నాడు. ప్రొద్దు క్రుంకుతోంది. కుసుమామనోహరులు ఒకరినొకరు తిలకించుచూ, మంచంమీద ఆసీనులయ్యారు. రెండునిమిషములు. నిశ్శబ్దం.

కుసుమనుఆవేశం ఆగలేదు. ఒళ్లుతెలియకకోమలములయిన తనహస్తములను, అతనికంఠమునకు పుష్పహారాలవలె పెనవైచింది, ...

రాళ్లుపెనిమిటికల్సుకు పోయాయి–

వారివిలాసాలు ర్ణనాతీతములు,...

ఈమాదిరిగా కొన్నిరోజులు కుసుమా మనోహరులు ప్రకృతినిమరిచినారు. కాలచక్రంగిర్రున తిరుగుతుంది.

ఇన్నిరోజులు యిట్లే అయిపోయినట్లుంది. కుసుమా మనోహరులకు.

ఇప్పుడుకుసుమ మూడునెలలగర్భవతి. దిగులుతోకృశించిపోతూంది, మనోవ్యాధితో క్రుంగిపోతూంది. ఒకరోజు రాత్రిపడుకుంది కుసుమ. నిద్రపట్టలేదు, పాపం, ఎల్లాపడుతుంది "చిన్నదిఉండగాపైన ఉపాకర్మ అన్నట్లు" ఇదోటివచ్చిందాయెను– తండ్రికితెలిస్తే ప్రాణహాని అన్నగారికి తెలుస్తుందేమో, పరిభవించుకుంటుందో, ఇరుగుపొరుగువారికి తెలుస్తుందేమో యీదినంచేయునతరుణం, యీగండం...... ..అనిపరిపరివిధాల ఆలోచనలచే బరువెక్కినహృదయంతో రాత్రిరెండుజాములకు భయావేశముతో మనోహరం ఇంటికివెళ్ళింది. మనోహరం నిద్రా

2 వ పేజి చూడుడు

పాలేరు ప్రాజెక్టు రైతుల కష్టాలు

పట్టీ ఆంధ్రజనసంఘ కార్యసంఘ నిర్ణయములు

౮-౧౦-౧౯౪౧ తేదిన పాలేరు ప్రాజెక్టుపట్టీ ఆంధ్రజనసంఘ కార్యనిర్వాహక సమావేశము సంఘాధ్యక్షులవారి అధ్యక్షతను సమావేశమై అంగీకరించబడిన తీర్మానములు ఇట్లున్నవి:—

౧. పాలేరు ప్రాజెక్టుకు పరిస్థితిపట్టి ఆధారము లేకయుండి నిర్మించబడినప్పటినుంచి పూర్తి ఆయాకట్టు ఒక సంవత్సరమైనను సేద్యము కానందునను, సేద్యముఅయిన కొద్దిభూమికైనను సక్రమముగా నీరు పారక కొంతభాగము రొండిపోయి రైతులకు తీరనినష్టము సంభవించినది గావునను పాలేరు ప్రాజెక్టుకు అలేరునుండి నీరువచ్చునట్లు వెంటనే యేర్పాటుచేయవలెను. ౨. పాలేరుక్రింద విస్తారముగు తరిభూమి సేద్యములగును గాన వ్యవసాయకార్తి ప్రారంభమునకే ఒక తేదీనిర్ణయించి ప్రతిసంవత్సరము ఆ తేదీకాలువకు నీరువదులవలెను. అట్లునీరు అవ్వనిభూములు క్రిందిభూములయొక్క తరీకాస్తు నయమై రైతులపై నిర్బంధముండకు డునటుల నిర్ణయించవలెను. ౩. ప్రాజెక్టునీరు ప్రతిసంవత్సరము అందటికిగాని (అబీ) మూలకపరిపోని పరిస్థితులలో కొన్ని గాని మాలభూములను (శాలీ) రొండవ కాలక్రింద చేర్చినారు. గాన వెంటనే రెండవ కాలభూములనురద్దుచేయవలెను. ౪. ప్రాజెక్టుక్రింది భూములకిస్తు చుట్టుపక్కల ప్రభుత్వప్రాంతీయ పాలెక్టుభూములకిస్తుకంటె రెట్టింపు హెచ్చుగా నున్నందునను, మరియుభూములు నూతనముగా తరీసేద్యమునకు తెలబడినందునను పండినపంటవ్యవసాయఖర్చులకే సరిపోక రైతులుదుర్భరదారిద్ర్య కష్టములందున్నారు గాన ప్రస్తుతమున్న తరీకిస్తులో సరాసరిసగమునకు తగ్గించవలెను. ౫. ప్రాజెక్టుక్రింద పిల్లకాల్వలు తీయించిన ఖర్చుకుగాను యు ౧–౬ రు–౩౧౦ చొప్పున రైతులపై ఆర్థికభారమును మోపినారు. గాన యీభారమును పూర్తిగా తొలగించవలెను. ౬. చైతన్ కేనల్ క్రింది భూములకు ప్రాజెక్టు నిర్మించబడినప్పటినుంచి రెండుమూడు పర్యాయములుమాత్రమే నీరువచ్చావు. అందువల్ల భూములలోనీరుచాలక చాలాభాగము రొండిపోయి రైతులనష్టముకల్గినందున సర్కారువారికి చిభూముల అచ్చుకట్టుమిత్తము తీసుకొనిన అప్పులు తీర్చుకొలేకపోయిరి. కావున ముందువరుసగా ౩ సంవత్సరములు సేద్యములయ్యేవరకు యీఅప్పులను నిలిపివుంచవలెను.

౭(అ) ఈసంవత్సరమువర్షములులేక ప్రవాసపైరులు (సజ్జ, పెసర) పూర్తిగా రొండిపోయినవి. తేరు పైరులకు అనుకూలమైనవర్షములు యీమధ్యకురిసినను ప్రస్తుతమువర్షములేనందున పైరుపేకులకు నీరులేక చాలామందిరైతులకు నష్టముకల్గింది.

(ఆ) ఈసంవత్సర ప్రారంభమున ప్రాజెక్టునందు కొద్దినీరుమాత్రమున్నందున ౧౦–వేల యెకరములకు మాత్రమే నీరియిచ్చెదమని ప్రకటించినను వర్షము లేనందున ౨–వేలయెకరములుమాత్రమే సేద్యము అయినది, ఈభూమిసేద్యము అయినప్పటినుంచి వంతులుపెట్టినారు, ఈమధ్యఅకాలవర్షములవల్ల ప్రాజెక్టుపంటకుతగిననీరువచ్చినప్పటికిని వంతులప్రకారమునీరియిచ్చినందున చాలాభూములు ఎడిపోయి మిగతాభూములకు చాలానష్టముకల్గినది. కావున యీసంవత్సరముతరీవరియు ఫసలుకిస్తుమీద తగినంతకిస్తుతగ్గించుటకు ప్రభుత్వమువారిని కోరుటైనది శ్రీనిర్మాణశాఖామంత్రిగారు తమపర్యటనసందర్భమున యిచ్చటికి దయచేయుచున్నారు. కావున పాలేరుప్రాజెక్టు రైతులయిబ్బందులను (వారికిసంబంధించినంతవరకు) గురించిన విజ్ఞప్తిని సమర్పించగ అందులకు శ్రీయుత కార్యదర్శిగారిని కోరుటైనది.

జాతి మతభేదములేకుండా అన్నదానము

(ఒ–వి)

కరీమాబాద (వరంగల్లుజిల్లా) దై ౨౦

ఈనెల ౧౫వ తేదిన వరంగల్లువర్తకులయిన శ్రీ సిద్ధము శెట్టిలింగయ్యగారు ౫౦౦౦మంది బీదప్రజలకు తమ నివాసహాలులో భోజనము పెట్టి కుంటి గ్రుడ్డివారికి వస్త్రములిచ్చిరి. మద్యపాననిరోధక సంఘకార్యదర్శిగారు, మరియు వారిస్వచ్ఛంద సేవకులు పాలుగొని బీదప్రజలకుఅందరికీ భోజనము యుక్తముగా సేవచేసిరి.

నిన్నటిదినం సాయంత్రం ౫౦౦మంది ముస్లిము స్త్రీలు పురుషులకుగూడా భోజనము పెట్టినారు.

ప్రతిఫలములేని వెట్టిచాకిరి బాధ

జాగీరుగ్రామపు చాకళ్ళు మంగళ్ళు మున్నగువారినుండి భూమిశాఖాధికారులకు విజ్ఞప్తులు

[ఒ–వి.]

గోలకొండ, దై ౨౦

భువనగిరితాలూకాయందు ఇన్సె జాగీరులగు గోలకొండగ్రామమునకు చెందిన చాకళ్ళు, మంగళ్ళు, కమ్మరులు, మాదుగులు మున్నగువారలు కొందరు నల్లగొండజిల్లాఅవ్వల్ తాలూకాదారు, దువ్వంతాలూక్దారు, భువనగిరి పోలీసుమదద్గార్ మొహతెమీం భువనగిరి గిర్దావర్, భూసర్వే దాయరా కార్యదర్శిగారలకు మొరలపత్రములు పంపుకొన్నారు. ఈ మొరలు వీరలకు ప్రతిఫలమీయకుండ జాగీర్దారుగారుబలవంతముగ వెట్టిచాకిరి చేయించుకొనుచున్నారనుటనుగురించినవి. వీరకుటుంబములు పండ్రెండు ఆగ్రామమువదలి అమ్మనబోలుఅను ప్రక్కగ్రామమునకు పదిరోజుల క్రిందపోయి అక్కడ గుడిసెలువేసియున్నారు. వెట్టిచేయునివారలు తమఇనాములను వదలవలెనని జాగీర్దారుగారు అడుగుచున్నారట.

అనావృష్టి బాధ

ఇల్లెందుతాలూకాలో అనావృష్టివల్ల చాల కొద్దిగ్రామములలోమాత్రము కొన్నిపైరులు సాల్గ చాలపంటపండినవనియు. తక్కినచోట్ల చాలా నష్టమనియు, ఒక విలేఖరివ్రాసినాడు.

జగత్యాలప్రాంతములో ఇంకా చాలానష్టమని మరొకవిలేఖరివ్రాసినాడు.

నేత్రరోగులకు చికిత్సా సౌకర్యము

ప్రెస్ నోట్

ప్రభుత్వప్రకటనశాఖనుండి

హైదరాబాదు (దక్కన్) ౨౧ దై ౧౩౫౧ ఫ.

నేత్రరోగములను నివారించుసహాయక శిబిరమును స్థాపించువిషయము ౧౩౫౧–దైమెల ౧౯–వ తేదీనాడు ఒకప్రకటన గావింపబడినది. సుప్రసిద్ధ నేత్రవైద్యులగు డాక్టర్ మధురాదాస్ గారి శిబిరమున బీద నేత్రరోగులకు ఉచితముగ చికిత్సచేయుదురని ప్రకటింపబడినది

నేత్రచికిత్సకై హైదరాబాదునందలి ఉస్మానియాపైద్యాలయములోకూడ చిరకాలమునుండి శాశ్వతముగ మంచియేర్పాట్లు చేయబడియే యున్నవి తాత్కాలికముగ ఇప్పుడుచేయబడుచున్న యేర్పాట్లు బీదరోగులకింకను ఎక్కువసౌకర్యములు కల్గించుటకై ఉద్దేశింపబడినవి. సాధ్యమైనంత తక్కువకాలములో సాధ్యమైనంతఎక్కువమందికి చికిత్సాసౌకర్యములు కల్గించుటయే ఉద్దేశము.

౧. ఈశిబిరము సుల్తాన్ బజారులోనున్న రాజాప్రతాపగీర్జిగారిలో ౩–వ డిసెంబర్ (౧౩౫౧ బహమన్ ౮–వ తేదీ)నుండి ౧౫–వ డిసెంబరు ౧౯౪౧ (బహమన్ ౨౦–వ తేదీ) వరకుండును.

౨. బీదరోగులే శిబిరమున ప్రవేశించువారికి ఉచితముగ ఈచికిత్సచేయబడును. వారికిరోగోపచారము, ఆహారము మున్నగు సమస్తమగు యేర్పాట్లునుఉచితముగ చేయబడును.

౩. ఈశిబిరమును చేరగోరిన నగరవాసులును జిల్లావాసులుఅగు నేత్రరోగులు తమసౌకర్యార్థమై తమ పేరును పూర్తిచిరునామాను క్యాంపుగౌరవ కార్యదర్శియగు మౌల్వీ అలీయుద్దీన్ అహమద్, నాజీ సాహెబ్ కు బహమన్ మొదటితారీఖులోపల తెలియపరచవలెను. వారికినిర్ణీతతేదీ తెలియపరచబడును. నదునిర్ణీతకాలమునకువారు నేత్రపరీక్షకై శిబిరములో సిద్ధముగనుండవలెను.

౪. జిల్లాలనుండివచ్చువారికై నేత్రపరీక్ష యగుదనుక నాంపల్లి సరాయియందును, కన్యాలాల్ ధర్మశాల (నాంపల్లి)యందును బసకేర్పాట్లు చేయబడుచున్నవి. డాక్టరుపరీక్షతర్వాత వారు చికిత్సార్హులైనచో వారికిశిబిరమున ప్రవేశమిత్తురు. చికిత్సార్హులుకానివారు వెంటనే తమ నివాసగృహములకు మరలవలెను.

౫. ధనికులగువారు తమగృహములలో డాక్టరుగారిచే పరీక్షచేయించగోరినచో అట్టివారు మౌల్వీఅలీయుద్దీన్ గారికివ్రాసి వివరములు కనుగొనవలెను.

నోటు:– పుట్టుగ్రుడ్డికలవారు, స్ఫోటకమున కన్నులు కోల్పోయినవారును, రానక్కరలేదు

చందాదారులకు మనవి

చందాదారులు మా కార్యాలయమునకు జాబులు వ్రాయునపుడు, మనిఆర్డర్లు పంపునపుడు, తమ చందానెంబరు వ్రాయుటయందు తగుశ్రద్ధ గైకొనుటలేదు. చందా నెంబరు వ్రాయనిది వెంటనే జవాబీయుటకు వలనుపడదు. కాన చందాదారులెల్ల ముఖ్యముగ గమనింపకోరెదము.

మేనేజరు, గోలకొండపత్రిక

గోలకొండపత్రిక

వృషనామ సం॥ర మార్గశిర శు॥ ౧౩
సోమవారము

ఆంధ్రరాష్ట్రము

బ్రిటిషిండియాలోని ఆంధ్రులు ౩౦ ఏండ్లనుండి ౨౨ మహాసభలు చేసినారు. ౨౫ ఏండ్లనుండి ప్రత్యేకాంధ్రరాష్ట్రానికై ఆందోళనము చేయుచున్నారు. భాషనుబట్టి రాష్ట్రముల విభజన అవసరమని మొట్టమొదట ఆలోచించి దారిచూపినది ఆంధ్రులే. బ్రిటిషిండియాలో ౧౧ రాష్ట్రాలున్నవి. కాని అవన్నియు అడ్డాదిడ్డిగా ఏర్పడినట్టివే. దానికి ముఖ్యకారణము ఇంగ్లీషువారు మన దేశమును జయించుపద్ధతియే. వారెట్లెట్లు దేశభాగములను జయించుచు వచ్చిరో అట్లట్లు తమ సౌకర్యముకొలది మండలాలను గాచేసివేసి గవర్నరులను ఏర్పాటుచేయుచువచ్చిరి. ఆస్థితి క్రీ.శ.౧౮౫౮ తర్వాత మారిపోయెను. ఆ సంవత్సరముతో ఇంగ్లీషువారు భారతదేశాన్ని పూర్తిగా జయించిరి. మొదట కొన్ని ఏండ్లకాలములో పునర్విభజనకు వీలులేకుండ ఉండెనేమో కాని వారి రాజ్యము పూర్తిగా స్థిరపడిన తర్వాత పునర్విభజనము చేయుట అవసరమైయుండెను. కాని యింతవరకు అట్టిది చేయకపోయిరి. ౨౫ ఏండ్లనుండి ఆందోళనము పడినను ఆంధ్రులమాటను వారు వినకపోయిరి. తటాలున సైమన్ కమీషన్ కాలములో కోరిన ఒరిస్సావారికిని సింధువారికిని ప్రత్యేకరాష్ట్రాలను అడిగీ అడుగకమునుపే ప్రసాదించివేసిరి. ఇక ఆంధ్రులు చేసిన తప్పేమై యుండునో దురూహ్యముగా ఉన్నది.

ఒరిస్సాసింధురాష్ట్రాలు చాలాచిన్నవి. వాటి ఆదాయము తక్కువ. వ్యయమెక్కువ. ఒరిస్సా వైశాల్యము ౧౪౧౭౭ చదరపుమైళ్లు. జనసంఖ్య ౨౩౭౦,౭౦,౭౧౨. సింధువైశాల్యము ౪౮,౧౩౬ చదరపుమైళ్లు జనసంఖ్య ౩౮,౮౭౦౦౦. వీటితో ఆంధ్రరాష్ట్రము నుపోల్చి చూడండి. ఆంధ్రరాష్ట్రములో (౧౧) జిల్లాలున్నవి. వాటి వైశాల్యము ౭౪ వేల౭౫౧ చదరపుమైళ్లు జనసంఖ్య ౧ కోటి ౮౭ లక్షల ౮౪ వేలు. ఇవికాక దక్షిణములో అరవదేశములో ౩౦ లక్షల ఆంధ్రులున్నారు. హైదరాబాదు రాష్ట్రములో ౮౦ లక్షల ఆంధ్రులున్నారు. మైసూరులో ౧౦ లక్షల వరకున్నారు. బొంబాయిరాష్ట్రములో మధ్యపరగణాలలో ఇతర ప్రాంతాలలో ఇంచుమించు పదొనిమిదిలక్షలున్నారు. ఇట్టి "రాష్ట్రేతరాంధ్రుల" ను వదలికూడా కేవలమొకే ప్రాంతమందుండు (౧౧) జిల్లాలకై ఆంధ్రరాష్ట్రము కోరుచువచ్చినారు. అట్టి కోరిక సిద్ధించకపోవుట యేల?

ఆంధ్రులలో ఐకమత్యములేదని కొందరందురు. రాయలసీమవారు ఆంధ్రరాష్ట్రానికి సుముఖులు కారందురు. వారేల సుముఖులు కాలేదు? వారికి తుంగభద్ర ఆనకట్ట కట్టించలేదనా? ఎవరు కట్టించవలెను? కట్టించినను అది రాయలసీమకు అచ్చటి నల్లభూములకెంతవరకు పనికి వచ్చును? ఆంధ్రవిద్యాపీఠ కేంద్రమువారి సీమలో లేదనియా? ఒకమారు బహుళసంఖ్యాకనాయకులు అనంతపురములో నుండుటకు మాట యిచ్చి మరల వెనుతిరుగబడిరి? అదొక కలహహేతువయ్యెను. మరి రానున్న రాష్ట్రానికి ముఖ్యపట్టణమెందుండవలెను? ఇట్టి విషయములు వచ్చినప్పుడు న్యాయమునువదలి మనఆంధ్రప్రముఖులు నూపట్న మేబాగు దిమా ఊరేబాగుంది అని స్థలాభిమానముచేతవివాదపడుచువచ్చిరి. రాయలసీమవారిలో సుముఖత్వములేకపోవుటకు ముఖ్యకారణము వారిని తక్కువ దృష్టితో ఇతరాంధ్రులు చూచుచున్నారని ఒక వాదమున్నది. రాయలసీమవారిని వారి ప్రాంతాన్ని వారి ఆచారాలను వారి గుణాలను చెడతిట్టిన ప్రముఖులవ్యాసాలను మేము చూచినాము. ఈ ఎచ్చుతచ్చుల దుర్భావము వదలుకొనుట ప్రప్రథమకర్తవ్యము. ఉత్తరసర్కారులో బయలుదేరినట్టి గొప్పవారు రాయలసీమలో తక్కువగా నున్నారనుట నిజమే. సర్ వాల్టర్ రాలీగారు తమరచనలలోఒకదానిలో ఇట్లువ్రాసిరి. "ఈటను లో (ఇంగ్లాండులోని ఒక గొప్పవిద్యాకేంద్రము)గొప్పవారెవ్వరును పుట్టలేదు అని ఒకరనగా ఒక ఈటనువాడిట్లనెనట :అవును నిజమే. మాలో ఎవ్వడైన గొప్పతనానికి మురిసిపోతే వానిలో ఆగొప్పతనాన్ని ఎగురగొట్టివేస్తాము" అట్లేఉన్నది రాయలసీమవారి ధోరణి-

మనలో కార్యదీక్ష లేనిది రెండవకారణము. ఆంధ్రమహాసభ వారు సాగింపలేని తీర్మానాలు చేయుటయు, వాటిని వెంటనే మరచిపోవుటయు చూచినాము. ఉదాహరణార్థము. నాలుగేండ్లక్రిందట జరిగిన ఆంధ్రమహాసభలో మైసూరాంధ్రుల స్థితిగతులను విచారించుటకొక ఉపసంఘమును ఏర్పాటుచేసిరి. తర్వాత దాని జాడయేలేకపోయెను. ఇక రాష్ట్రేతరాంధ్రులను గురించిన తీర్మానాలకెంత విలువ యుండును.

ఆంధ్రనాయకుల లోపముకూడా కొంత కనబడుచున్నది. వారు ఇతరరాష్ట్రనాయకులకన్న తీసిపోయినవారు కారు కాని వారికేల కాంగ్రెసులో సరియగు స్థానములేదు. అందరికన్న ఎక్కువ త్యాగముచేసినవారు ఆంధ్రులే కాని వారినాయకులకు కాంగ్రెసులో పలుకుబడిలేదు. మన నాయకులు తమ ఆధిక్యమును స్థాపించుకొనవలెను. వారు ఇతరుల పల్లకీబోయీలుగా కలకాలము ఉండగూడదు.

మనకు భాషపైన నిజముగా అభిమానమున్నదా?. నిజాంరాష్ట్రాంధ్రమహాసభ వారు భాషకు సరియగు ప్రాధాన్యత నియ్యకపోయిరి. అదేవిధముగా బ్రిటిషిండియాఆంధ్రులును ఆంధ్రభాషకు సరియగుస్థానమిచ్చుచున్నారని చెప్పుటకు వీలులేనట్లుగా ఈ౨౨వ ఆంధ్రమహాసభలోని ప్రధానోపన్యాసములే చాటుచున్నవి. ఆహ్వాన సంఘాధ్యక్షులకు తెనుగు సరిగా రానట్లైనా యేమి? దేశభక్త కొండా వెంకటప్పయ్యగారివంటి మహానాయకులాక్షేపించినను సభలోచాలామంది తెనుగు తెనుగో అని కేకలువేసినను బధిరత్వమును వహించి అదేపనిగా ఇంగ్లీషులో తమ ఉపన్యాసాన్ని కావించుట యేల? ఇంతవరకు ఈ ౩౦ ఏండ్ల నుండి ౨౨ మహాసభలు జరిగినను ఆంధ్రమహాసభకు నియమావళియే స్థిరపడకపోయెనుకదా! అది యీ తడవయైనను కావింపబడినందులకు ఆనందించవలసినదే.

ఆంధ్రరాష్ట్రమునకు ఇండియాప్రభుత్వమువారు వ్యతిరేకులగుటకు గల కారణములను శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారు బహిరంగపరచినారు. అది అపూర్వ విషయము. మనకు వ్యతిరేకులున్నారనియు. కాంగ్రెసువారిలోనే మనకు సానుభూతిలేదనియు, వల్లభ భాయిపటేల్ గారివంటివారు దురుసుగా ప్రతికూలించుచున్నారనియు, తమిళులు మనలను ప్రేమించరనియు అటుకాంగ్రెసులోకాని ఇటు బ్రిటిషువారిలోకాని మనకు పలుకుబడిలేక రెంటికి తప్పినవారమైనామనియు స్పష్టమగుచున్నది. దీనికి మనమింక ముందేమి చేయవలెను.

ఆంధ్రరాష్ట్రము సిద్ధికావలెనన్న ముందు ఎన్నికలలో ఆంధ్రరాష్ట్రమునకై నేను పాటుబడుదునన్న గట్టి వ్యక్తులనే గెలిపించి శాసనసభలకంపవలెను. తదితరులను ఒక్కరినికూడా ఆంధ్రులు పంపకూడదు. కాంగ్రెసువారు ఆంధ్రరాష్ట్రానికి వ్యతిరేకులైతే వారితోకూడా ఈ సభ్యులందరును ప్రతిఘటించవలెను. ఆంధ్రరాష్ట్రకాంగ్రెసు సభ్యులును నాయకులును ఏకవాక్యముగా కాంగ్రెసునుండి బయలుపడి తీరవలెను. ముందు శాసనసభ్యులలో మద్రాసు ప్రధానమంత్రి ఆంధ్రుడే యుండునట్లు కోరితీరవలెను. ఆంధ్రుల సంఖ్యనుబట్టి శాసనసభలోని ఆంధ్రసభ్యుల సంఖ్యనుబట్టి ఆంధ్రమంత్రుల సంఖ్య ఉండునట్లు చూచుకొనవలెను. అట్టి శాసనసభలో ముందు మరొక ఆంధ్రరాష్ట్ర సమస్య ప్రతిపాదితము కావలెను. అది ఫలించనిచో ఆంధ్రమంత్రులుసభ్యులు రాజీనామాపెట్టి బయటకురావలెను.

ఆంధ్రులకు ఒక మంచి ఆంగ్లదినపత్రిక అత్యంతావసరము. జమీందార్లు కోటీశ్వరులు, మంచి సంపాదకులు, ఆంగ్ల పండితులు, మనలో ఉండియు ఈ లోప మెట్లుకలిగెను. పరిస్థితులు మారినవి. ఈ తడవ వాటాలపద్ధతిపై కావలసిన ద్రవ్యమునుకూర్చి ఆంగ్లదినపత్రికను స్థాపించిన దాన్ని ఆంధ్రులందరును ఆదరింతురను నమ్మకము కలుగుచున్నది. అట్టి ఆదరణ నుచూపని ఆంధ్రులకు ఆంధ్రరాష్ట్రము మాత్రము సిద్ధించునా?

మనము మాటలవారముకాక కార్యవాదులముగా నుండవలెను. నిజమైనకార్యదక్షులతో పనితీసికొనుట జయమునకు సులభమైనమార్గము. ఇవి మాకు తోచిన కొన్ని సూచనలు. ఇంతకన్నను మేలైనసూచనలుచేసి అభీష్టసిద్ధికై పాటుబడుటకు బ్రిటిషిండియా ఆంధ్రులపైననేసంపూర్ణభారమున్నది.

బీబీనగర్ కు దొంగలకు బేడీలువేయించిన కథ సికింద్రాబాదులో జరిగింది. కొంతకాలము క్రిందట ౨౬నవంబరు నాటిరాత్రి యందు కెంకెవ్యాధ్యాంకగారి యింటిలో దొంగలుసొత్తుల దొంగతనము చేసిరి- వారుదొంగతనముచేసిన తావులో త్రాగి బీడీముక్కలు వేసిపోయిరి. అట్టి బీడీలుత్రాగేవారి రో ఆనవాలు హైదరాబాదు వారా కాపాడాలోనికొంతకాలము యుచే పట్టుకొనిరి- ఆ యింటిలో దొంగిలించిన సొత్తులు దొరికినవి-

... ...

స్థానికవార్తలు

రాజ్యములో జరుగుచున్న యుద్ధపరిశ్రమలలో హైదరాబాదు జైళ్ళుతోడ్పడుచున్నవి- భారతదేశమునకు జైలులో యూనిఫారమ్ దుస్తులకుట్టుటకు ౧౨౨ ఖైదీలు పనిచేయుచున్నారు. ౧౧ అక్టోబరు ౧౯౪౧ నాటికివారు ౨ లక్షల ౨౧౬౦ ౨౫౨ దుస్తులుకుట్టిరి. రాత్రింబవళ్లుపని సాగుచున్నది-

హైద్రాబాదు జైళ్లలో భారతదేశముకై యూనిఫారం దుస్తులు సిద్ధముచేయించగలరాయని శ్రీనిజాంప్రభుత్వమువారిని ఇండియాప్రభుత్వపు సరఫరాశాఖవారు ౧౯౪౦ ఆగష్టులో అడిగినందున నిజాం ప్రభుత్వమువారిందుకు సమ్మతించిరి-

... ...

హైద్రాబాదుఆర్టు (చిత్తరువుల) ప్రదర్శనము ఈ హైద్రాబాదునగరంలో డిసెంబరు నెల ౨౦వ తేదినుండి ౧౯ జనవరి ౧౯౪౨ తేదివరకు బాగే అవాములో జరుగును. దీనికి ప్రధానరాజపోషకులు శ్రీబిరారుయువరాణీగారు ఆధునికచిత్తరువులందరును పంపవచ్చును, చిత్రకారులచిత్తరువులలో ఉత్తమమైనవాటికి బహుమతులియ్యబడును. వివరములకు యజ్దానీగారు వై- యం- సీ- ఏ- హైద్రాబాదు అనువారివద్ద తెలుసుకొనవలెను-

... ...

రాజాఅక్బరలీఖాన్ బహద్దరు అను బ్రిటిషిండియా సర్దారుగారొకరు హైద్రాబాదుకు ప్రభుత్వాతిథిగారీదినము వచ్చుచున్నారు. సైన్ చాన్సలర్ బొంబాయి ఆర్-బీ- మసానీగారు హైద్రాబాదుకువచ్చిరి.

౧ డిసెంబరునాడు క్రాష్టర్ గారు వాంకేడు హింగోలీ బీదరు మున్నగుమరట్వాడీ ప్రాంతాలకుదౌరాకు వెళ్ళి౯డిసెంబరునాడు వాపసువచ్చుచున్నారు.

... ...

హైదరాబాదు మహామాత్యులగు ఛత్తారీ నవాబుగారు ఢిల్లీకి౨౭ నవంబరునాడు హిందూదేశరక్షణ సంఘములో పాల్గొనుటకై వెళ్ళిరి.

... ...

మీర్ అక్బరలీఖాన్ బారిష్టరుగారిని మ.ఘ.వ. నిజాంగారుపిలిపించి వారితోచాలాసేపు హైదరాబాదుసమస్యలను గురించిమట్లాడిరి. తర్వాత ఆతన్నిగురించి యీవిధముగా ఒక స్థానికపత్రికలో ఫార్సీభాషలో వ్రాసినారు. "ఒకటి రెండు మారులు ఇతడు మానజరీబాగుకు వచ్చియుండెను. మేముఇతనితోమాట్లాడినాము. ఇతడుతనహద్దువరకు తెలివిడికలవాడు, దేశముయొక్క ప్రత్యేకపరిస్థితులను బాగాఎరిగినవాడు. ఇతడుమా శ్రేయోభిలాషులలో ఒకడు."

... ...

సికింద్రాబాదు మారుతివీథిలోని శ్రీఆంజనేయయువజనసంఘమందిరమున సంఘసభ్యులు దిని ౨౨-౧౧-౪౧నాటి శనివారమునాడు సమావేశమై ఈక్రిందివిచారతీర్మానము నంగీకరించినట్లు తెలియజేయుచున్నారు.

"ఈ సంఘముయొక్క సహాయకార్యదర్శిగానుండి యీసంఘమున కెంతయో శక్తిసామర్థ్యములచే తగుసహాయమొనర్చి తుదకు కాలగతినొందిన అల్లపురసిములుగారు ఈచిన్నవయస్సునమరణించి సంఘమువారందరికిని మనోవిచారము నుకలిగించినారు. వీరియాత్మకుశాంతినొసంగి, వీరికుటుంబమును కాపాడగలందులకు భగవంతుని ప్రార్థించుచున్నారము.

... ...

కే-యజ్-నందాగారు నిజాం రైల్వే జనరల్ మేనేజరుగాఏర్పాటైనారు! ౧ డిసెంబర్ నాడువారు కర్నల్ స్లాటర్ గారినుండి పదవినిస్వీకరించి పనిలోప్రవేశించుచున్నారు,

... ...

ఆబ్కారీశాఖకుసంబంధించిన పరీక్షలు ౧౯ బహిమన్ నుండి ౨౨వరకు ఆబ్కారీకచ్చేరీ ఖైరతాబాదులోజరుగును వివరాలు తెలుసుకొనగోరువారు ఆబ్కారీకచ్చేరీలో విచారించుకోవలెను.

... ...

గుల్బర్గాలో యుద్ధనిధికిమంచిపనిజరిగింది. జిల్లాతాలూకాకమిటీ మంచిపనిచేసినవి. ఇంతవరకు ౨౩౪౩౪ రూపాయీలు వసూలయ్యెను. పైగా ౧౯౭౩ రూపాయీల టిఫెన్సు బాండ్లు అమ్ముబడెను, ౧౯౧౩ రూ॥ హారికేన్ నిధికి వసూలయ్యెను. లోహాలను పుస్తకాలను ధర్మముగాయిచ్చేవారినుండి గ్రహింపబడెను.

... ...

భోనగిరి తాలూకాలోని యాదగిరిపల్లిలో లక్ష్మీనరసింహస్వామి జాత్ర స్థానికముగా ఉండును-మొట్టుపల్లులో కలరావ్యాపించినది. అందుచేత ఇతరస్థలంవారు అక్కడికిపోగూడదని ప్రభుత్వప్రకటనశాఖవారు తెలుపుచున్నారు.

... ...

రానున్న నాయకులు

మ.ఘ.వ. నిజాంగారు ౨౫ జెరూబాటే ను దేవక్కన్ లో ఫార్సీలో ఇట్లువ్రాసినారు. హిందూస్థానములోను గొరవవర్గములో వారగు అతిథులఆగమనము ఈడిసెంబరునెలలోను ముందు జనవరిలోను ఈక్రిందివారు హైద్రాబాదునకు రాగలరు

(౧) సర్ ఫజ్లుల్ హక్-బెంగాల్ ప్రధాన మంత్రి.
(౨) సర్ నిజాముద్దీన్- రెవిన్యూ మెంబర్ బెంగాల్.
(౩) సర్ అబ్దుల్ హమీద్-కపుర్తలా పూర్వ మంత్రి.
(౪) సర్ చమన్ లాల్ సెటల్వాడ్
(౫) సర్ తేజ్ బహాదర్ సప్రూ.

హైద్రాబాదు టప్పాలో జాబులు పార్సెళ్లు పంపేవారు ఒకరూపాయిది ఒకటికెటువెట్టుచోట ఒకఅణావి ౧౬టికెట్లు పెట్టుదురు, ఇట్లు పెద్దటికెటు ఒకటిపొరికేచోట దానికిసరియైన చిన్నటికెట్లు చాలాపెట్టుతారు- యుద్ధంమూలానా కాగితం,బంక,రంగు, అన్నీదొరకేదికష్టమైంది కాని ఇకముందుఅట్లుచేయకుండా వీలైనంతవరకు ఒకేటికెటునుకొని అంటించితే బాగుంటుందని ప్రభుత్వమువారు సూచించుచున్నారు.

... ...

జిల్లా పోలీసుశాఖ ప్రధాన కార్యాలయమందు దొంగతనము

(స్వ. వి.)

నవంబరు౨౧వతేదిన సాయంకాలము హైదరాబాదు(దక్కన్) నగరమందు జిల్లా పోలీసుశాఖ ప్రధానకార్యాలయమందు ఒకదొంగతనము జరిగినట్లు ఇపుడు తెలిసినది-అక్కడ ఒక హెడ్ క్లెర్కర్ సాయంకాలము ఇంటికిపోవుచు ఒక కుర్రవానితో ఒక ఖాదీ సంచిలకు కొనుక్కొని రమ్మని ఇమ్మను, దానిని తేవలసినదని చెప్పి తనసైకిలుఇచ్చి పంపి, తాను వెళ్ళిపోయెనట. ఆకుర్రవాడు పోయి ఆకులు సైకిలుకుకట్టుకొని తెచ్చుచుండగా నైట ద్వారపాలకుడు అనుమానించి ఆ కుర్రవానిని శోధించగా ఆ ఆకులమధ్య ఒకరీముకాగితము లుండినటు-దానిపై విచారణలుజరిగినవి- ఆఖాదీనడుగగా ఇట్లుఇదివరకెన్నిమారు కార్లు జరిగినదనెనట. ఇపుడుఆఫోర్మెనుకు జార్మానవిధించినారు-ఆకుర్రవానిని ఉద్యోగమునుండి తొలగించినారు- ఖాదీకి సంవత్సరానికొక పాటిదొరికే ఒక నెల మాఫీని రద్దుచేసినారు.

తెలంగానా కాలపరిస్థితి

ఆంధ్రమహాసభవక్షమున ప్రభుత్వమువారికి విజ్ఞప్తి

ఆం. మ. సభ. అ. సెక్రటరీగారిట్లు తెలుపుచున్నారు:-

హైద్రాబాదు ౨౬-౧౧

నిజాంరాష్ట్రాంధ్రమహాసభ స్థాయిసంఘపక్షమున, తెలంగానా కాలపరిస్థితులను తెలుపుచు ప్రభుత్వభూమ్యాదాయ శాఖామాత్యు లవారికొక విజ్ఞప్తి పంపబడినది. అందు, ఆయాకార్తెలలో పడినవర్షమునుగురించి, అట్టి అసంతృప్తికరమైన వర్షముచే రైతులపరిస్థితులు ఎంతమర్భాగ్యముగానున్నవో వివరింపబడినవి. అవి, ఖరీఫుపంటలలో రైతులకు కలిగినపట్టమును తెలుపుటయేగాక తాలి, రబ్బీపైరులవిషయము తగలనిరాశమయూ దా ప్రభుత్వమువారికి విజ్ఞప్తిలో తెలిపిరి.

తుదకుకొన్నిజిల్లాలకుపూర్తిగాప్రస్తుతము అవి, ఖరీఫుకిస్తులు మాఫీచేయవలయుననియును. కొన్ని జిల్లాలకు న్యాయమగు తగ్గింపు చేయవలెననియు తెలుపుచు, బరాయిందాలు చేయుటచే యుటచే రైతులకు తాత్కాలిక సౌకర్యమూలుండును గాని,తర్వాతచాలాబాధలకు గురికావలసివచ్చుచుండునని అభిప్రాయమిచ్చిరి.

నిజాంరాష్ట్రాంధ్రమహాసభ

కార్యవర్గ స్థాయిసంఘసమావేశములు

హైద్రాబాదు ౨౬-౧౧

౯-వ బహిమన్ ౧౩౫౧-ఫ. శుక్రవారమునాడు ఆంధ్రమహాసభ కార్యకారిణీసభయున్ను, ౧౬-వ బహిమన్ ౧౩౫౧-ఫ. శుక్రవారమునాడు ఆంధ్రమహాసభస్థాయిసంఘ సమావేశమున్ను జరుగును. స్థాయిసంఘసమావేశములో ప్రవేశపెట్టదలచిన తీర్మానములను ౯-వ బహిమన్ లోగా స్థాయిసంఘకార్యాలయముకు పంపించుటకు స్థాయిసంఘసభ్యులకు వ్రాయబడినదని అర్గనైజింగు కార్యదర్శి తెలుపుచున్నారు.

జాబులు

సనాతన ధర్మ లెక్కలు ఎవరు పరిశీలించినారు?

వంగపల్లి నీలకంఠంగారు సికింద్రాబాదు సనాతనసభవారి లెక్కలు అడావాపట్టిని అచ్చు కొట్టించి పంచిపెట్టినారు. అందలివిషయా లేమనగా

సికింద్రాబాదు దాతలనుండి	౨౨౯౭–౧౪–౭
హైద్రా „ „ „	౧౩౩౫–౦–౦
ఇతర „ „	౪౨౪–౧౪–౦
సాధారణసభ్యుల చందాలు }	౨౨౫–౪–౦
[illegible] ౪ ఆణాల చొప్పున }	———
మొత్తము.	౪౧౩౪–౦–౭

ఇదిగాక బాకీలు తెచ్చినారు– అబాకీలు ౨౭౩౪–౧౩–౪ ఇవన్నీ ఖర్చుఅయినవి ఇప్పుడు చేతిమీదనిలువ ౪–౭–౦మాత్రమే ఉన్నదట–ఈ వివరాలుచూపించే కరపత్రంపైన ప్రభాకర ఉమామహేశ్వర పండిట్ అనే బూతుల పంచాంగం వ్యక్తిసకదు నోటీకిచ్చిన కారుకూతలంతా వ్రాసినాడు. గోలకొండ పత్రికవారిని పచ్చిపచ్చిగా తిట్టినాడు. వారికి దుర్బుద్ధివారమట, దుష్ప్రచురణ అట, నిందారోపణట, అది సహజగుణమట, "గోలకొండ మహావారురెబ్బేల"అట వారు పనికిమాలిన సవాళ్లుచేసినారట. అది అసమర్థ దుర్జనలక్షణమట– ఇవి మన్నప్రభాకర "పండిట్" గారి "పాండిత్య"లక్షణములు. పండిట్ అనేది ఏఅపరపాణినీయములోని శబ్దమో–అదేపేరే సరిగా వ్రాయలేని "రెయిక్ర"కు లెక్కలంటే ఏమోతెలియని పిచ్చివాట్లమాటకి ఇదంతాఎందుకు–తనమన్న ప్రపంచంలోఉన్నా నోయేఅని తలదిగుతుతో మునుకుచ్చుచున్నాడు.

వంగపల్లి బాకీ తెచ్చేఅధికారం ఎవరిచ్చిరి? అ బాకీలుతీర్చేబాధ్యులెవరు? అ బాకీలతీర్చే మార్గమేది? నిలువఉన్న ౪–౭–౦ తో ౨౭౩౪రూపాల బాకీలుతీరునా? అప్పిచ్చినవారు మునుగవలసినదేనా? ఇట్టిలెక్కలను ఎవరైనా వ్రాయవచ్చును "ఇదిమాదప్రకటన" అని కిందగీతగీసి అచ్చు కొట్టిపంచవచ్చును– ఈలెక్కలకేమైనా విలువ ఉన్నదా? ఎంతవరకైతే ఆడిటుకాదో అంతవరకు విలువలేదు. ఆ ఆడిటుకూడా గుడుగుడుగుంచం గుండేరాగంఅని యేజోబట్టుసోదరునిచేతనో చేయించితేచాలదు. నిజమైనఆడిటర్ ననమున్నవాడున్నా సత్యసాతరహితుడున్నాయుండి ఆడిటుచేయవలెను ప్రతీలవచేసి క్రిందలాను పరిశీలించినట్లు లెక్కలుసరిగా ఉన్నటు వ్రాయవలెను. అంతవరకు ఈ లెక్కలకుగాని ఈ "పండిటు" బ్రహ్మశ్రీగారికిగాని ఏమిన్నీ విలువయుండదు. "ఒకటిన్నరకోటి" రాష్ట్రసనాతనులపక్షాన పనిచేసేయీసభకు ౨౨౩౭రూపాలవరకు అప్పుఅగుటయేమి? నాలుగణాల చందాదారులే ఇందు నిజమైన సభ్యులు–వారినుండి వసూలైన పైకాన్నిబట్టి ౪ అణాలసభ్యులు ౨౫౦౧ సభ్యులున్నారని తేలుతుంది–ఇందు దొంగ సంతకాలవారు కమిషన్ సభ్యులు, అంగుష్ఠంవారు అమాయకులు–చేరలేదని అనుకుందాము–మరిపండిట్ గారి దూషణలు ప్రశ్నించినవి– తమపాండిత్యమంతా ఇందులోనే ఖర్చుచేయవలెనా? పాపము కాలకంటాకార వృషభు దేశములో తమాషేసలో నున్నాడోయే కాకాని మకుపండిటుగారు అచ్చమాజాతీయ భుత్తిటను తూర్పారపట్టుము ఆదర్శలో తమకున్న పాండిత్యప్రకర్ష ప్రకటించుచున్నారు– ఈ విద్వత్కవిలో ఇంకెంతకలదో ముందుగూడా బయటపడగలదనుకొంటాను.

ఒక సికింద్రాబాదు వాసి

మార్వాడీసోదరులకుపనవి

మార్వాడి కాన్ఫరెన్సుయొక్క–ద్వితీయ అధివేశనమునకేసినది అధ్యక్షులగు శ్రీ రాజానారాయణలాల్ పిత్తిగారి సంభోపన్యాసము కాన్ఫరెన్సుకు హాజరైనమార్వాడీలప్రభనుకు తోలగించి వారిజాతి సత్యస్వరూపమును తెలిపినది.

"మార్వాడిజాతి రాజపుతానానుండి వ్యాపించినది. రాజపుతానా హిందూసంస్కృతియొక్క అజేయదుర్గమేయుండెను, యోధాన యోధులట జన్మించిరి. వారిచరిత్రయే హిందూసంస్కృతియొక్క యితిహాసమైయున్నది. కేవలమూజాతీయ వాదులమనిపించుకొనుటకు అట్టి సంస్కృతినిమేము విడజాలము దీపావళినిపిడి "ఈద్" ఉత్సవములజరుపజాలము సంస్కృతినిమేము హిందీని విడిహిందూస్తానీని గ్రహించజాలము.సర్వమును పరిత్యజించిన "స్వారాజ్య"మేలోయని పిత్తిగారు స్పష్టముగా సరియైన భాషయందు తెలిపినారు. మేము హిందువులముగాను ముస్లిములము గా

వంగపల్లిపై అవిశ్వాసతీర్మానము

(ఇదివరలో గోలకొండపత్రికలో రవా పసంచికలో మావిలేఖకుడు వం–నీలకంఠముగారి నిరూపించిన విశ్వాసరాహిత్యతీర్మాన సమాచారము ప్రకటించినది ప్రచురించినాము– అందుసంతకములచేసిన ౨౭మంది పేరులు సరిగా పున్నవి విషయములో కొంతభేదమున్నది– యథార్థమేమనివిచారించితిమి–హైద్రాబాదు సనాతనధర్మ మహాసభా కార్యదర్శిగారగుపండితలక్ష్మీనారాయణశర్మగారు మాకుపరముగా పరిపంపినారు. దానిపరిశుద్ధ భాషాంతరీకరణము పాఠకులకు క్రింద తెలుపుచున్నాము. గో–ప)

"ఈ క్రింది సనాతనధర్మ మహాసభాసభ్యులు మహాసభయొక్క అధ్యక్షులైన పండిత గోవిందరావుగంగాఖేడ్కరు అడ్వొకేటుగారివద్దకు మిస్టర్ వంగపల్లినీలకంఠముపియయములో విశ్వాసము లేదనిని తీర్మానించి పంపుకొనియున్న విషయమేమనగా మిస్టర్ వంగపల్లి నీలకంఠమును మాటిమాటికి మందలించినను సనాతనధర్మ మహాసభాకార్యదర్శి హైసీయతుతో స్థానికపత్రికలలో సభయొక్కపాలిసీకివిరుద్ధముగా బాధ్యతారహితమైన అభిప్రాయములను (స్టేటుమెంటులను–బయానులను)ప్రకటింపచేసియున్నారు– వేలకొలదిరూపాయిలు వ్యయముచేసినట్టి లెక్కలబాబతులో ఎన్నియోమారుల తొందరపెట్టినకూడా ఇంతవరకు వాటి పరిశీలనను చేయించలేదు. ఇంతేకాక ఇతరకారణాలుకూడా చాలాఉన్నవి– వాటిని పత్రికలలోప్రకటించుట బాగుండదనితలచినాము" ఇట్లు పాండురంగరావు జోషీవకీలు మున్నగు ౨౭ మందిసభ్యులసంతకములు–

—

మా యుద్దేశములమని తెలుపుము హిందూజాతి గొంతుకకోయ సంసిద్ధులైయున్న కాంగ్రెసువారు జ్యాషప, పత్రి, సాధరహిత బుద్ధితో యుండలిసర్వమును గ్రహింపయత్నించెదరు గాక.

"యతోభ్యుదయః నిశ్రేయససిద్ధిః సధర్మః" ఇహపరలోకములకు లాభకరమైనదే ధర్మమట. కేవలము దేవతారాధనధర్మముకాదట, హిందూధర్మ ఆధారములేదమట. పరతంత్రుడైనవాడు వేదములననుయాయికాజాలడట. వర్తమానకాలమందు చర్కా–ఖాదీలపైపుకున సుధికధ్యానము వహించియున్నాము. వీటిల్లకొంతవరకు లీదల కన్నములభించునను మొత్తముమీద దేశముయొక్క ఆర్థికస్థితిబాగుపడజాలదు. ఇడియంత్రయుగము, విమానములు మోటారులు, గొప్ప గొప్ప ఓడలు తయారుచేయుటయందు మనయాశక్తును అవినియోగించిగానికాని మనఆర్థికస్థితిబాగుపడదని వారిక్క చెప్పియున్నారు. హిందూ సంఘటనము, సైనికదళనిర్మాణము హిందూధర్మ ప్రచారము కొరకే దానము చేయవలెనని చెప్పియున్నారు.

ప్రపంచయుద్ధము చెలరేగియున్నది. హిందూస్థానముదానిశ్వాలలనుండి తప్పించుకొనజాలదు–కాన ప్రతియువకుడు సైనికశిక్షణ పొందవలెను–ప్రతిపిధియందు వ్యాయామశాలలు తెరువవలెను–౧౮పౌనులుబరువుగల బండూకుపెట్టుకొని ౧౨౦మైళ్లనడవగలిగినట్టి సమర్థులు కావలెను" దేశసంరక్షణకుకూడ సైనికశిక్షణఅవసరము. కాన పైచెప్పబడిన పిత్తిగారిమాటల ననుసరించిమార్వాడీయువకులు సైనికశిక్షణగ్రహించెదరు గాక

హింస, హింసచేతనే ఎదిరించబడవలెను–అహింసనవ్యాపులపర్మము "హింసకువదార సిద్ధాంత"మన్నారు–

హైద్రాబాదు రాజకీయ సంస్కరణలగూర్చి చెప్పుచూ పిత్తిగారు

హైద్రాబాదు శాసనవిధానము

Functional Representation

ఫంక్షనల్ రెప్రెజెంటేషన్ లో సిద్ధాంతము ప్రజలకుహానికరమైయున్నది– హిందువులఅధికారములకై ఘ మూపించుకునిపపేక్షనందనీయమైయున్నది కాని Responsive Cooperation "యుద్ధిపదిత్రచ్చుకొని పొందబడనివాటికై ప్రయత్నించుముండవలెనను" సిద్ధాంతప్రకారము రాజకీయసంస్కరణలను ఒప్పుకొనుమనిరి– హిందూప్రజామండలివారు ప్రాథమికహక్కులు పర్కారువారొసంగిన, రాజకీయసంస్కరణలు అమలులోతెచ్చుటయందు వారికిసహాయ్యము చేసెదనన్నారు–పిత్తిగారిఉపన్యాసము హిందూ ప్రజామండలివారి ధ్యేయోద్దేశములతో ఏకీభవించుచున్నది– ప్రస్తుతము హైద్రాబాదు సంస్థానములో హిందువులకొరకు, హైద్రాబాదురాజకీయశ్రేయము కొరకు పాటుపడుమండుసంస్థకేవలము హిందూ ప్రజామండలియే.

మార్వాడీసోదరులందరు గౌరవనీయమైన తమ స్వత్వరక్షణ వారిమాటలనువిని హిందూసంఘటన కార్యముకై యుటకై కంకణబద్ధులగుదురు గాక.

ఇట్లు
వి. రామచంద్రరావ్,
సెక్రటరీ, హైద్రాబాదుసంస్థాన హిందూప్రజామండలి,
మరియు హిందూసివిల్ లిబర్టీస్ యూనియన్

—

భారతదేశానికి ఆస్ట్రేలియా గోధుమలు

ఇప్పుడు కరాచిఉండి పౌరణికసముద్ర ప్రాంతమున ఉరాను మన్నసుదోటకు పంపించుచున్న గోధుమలస్థానమునకై ఆస్ట్రేలియానుండి౧౨౦౦౦౦ టన్నుల గోధుమలను తెప్పించుటకై ఇండియా ప్రభుత్వమువారు రెండుఓడలను సంపాదించినారు–ఒకఓడయిందుగా బొంబాయికిని, మరొకఓడ నిందుగా కలకత్తాకును చేర్చెదరు. అందువల్ల ఇప్పుడు ఈదేశంలో గోధుమలను అమ్ముచున్న విపరీతపుధరలు తగ్గగలవని తలచవచ్చును–ఎట్లయినను ఇప్పటికింకా ఎక్కువ ధరలకు బ్రిటిషుప్రభుత్వమువారు ఈదేశపు గోధుమలను కొనరట,

—

రెండు కంపెనీ రైళ్ళకు ఇండియా ప్రభుత్వపు నోటీసు

"బెంగాల్ అండు నార్త్ వెస్టర్న్" రైల్వేను, రోహిల్ ఖండు–కుమావూను రైల్వేను ౧౯౪౩ డిసంబరు౩౧నతేదినుంచి ఇప్పుడు అవి ఏకంపెనీల యాజమాన్యంలోనున్నవో ఆయాజమాన్యమును తప్పించి ఇండియాప్రభుత్వ యాజమాన్యము క్రింద తేబడునని ఇండియా ప్రభుత్వమువారు ప్రకటించినారు.

ఖాయదెమిల్లత్ ప్రకటన

—

హైద్రాబాదు ము.ఘ.వ. నిజాముగారు "సన్మానపూర్వక వాహ్వానము" అను మకుటముతో సంతకముకలో ప్రకటించిరి– ఆతేదినము వాదు నవాబు బహద్దురుయారుజంగుబహద్దరుగారు తమజాగీరకు కొండూరునుండి ఈవిధముగా తద్దూపత్రికలలో ప్రకటించినారు.–

నేను 'హాజరత్ జిలాలతుల్ ముల్క్' (ప్రభువుగారు)వ్రాసినశ్రీవాక్యాలను మామగౌరవము నుపొందితిని. దక్కను యొక్క అదృష్టమేమనగా ఈదేశప్రజల అభివృద్ధికై ఎల్లప్పుడు తమాతమాపడుపాదుషాగారు లభించియున్నారు– ఈ తమాతమాపడుఫలితమే ఈ శ్రీవాక్యములు–సంస్కృతసమాహ్వానసునిజక మారుమూదిరిదక్కను లోకాలనుని ఒకమార్గమునేయున్నారు– ఇట్లు వ్రాసినను శ్రీవారి నిర్మలమగుకోరికలు ప్రకటితమైనను మనమింతవరకునసమస్యలను పరిష్కరించుకొనకపోవుట రాష్ట్రప్రజల దురదృష్టమైయున్నది.

దక్కను ముసల్మానులకును ఇత్తెహాదుల్ముస్లిమీనుకునుసంబంధించినంతవరకు నేనువారింతవరకు సంఘపునాటిప్రకటనలలోను–అహమదాబాదులోఉపన్యాసములలోను నా అధ్యక్షోపన్యాసములోను నా అభిప్రాయాలస్పష్టముచేసినాను– ఇప్పుడు ప్రభుత్వమువారు బాధ్యతాయుక్తప్రభుత్వము విషయములోతమపాలిసీని ఎనిమిదింటిబరీదాలో స్పష్టం చేసిన దినాసుకు నరసింగరావుగారికిని జరిగినసంభాషణలలో ఏసందర్భములో ధర్మమైయుండెనో ఆ సందర్భమునుండి మరలసాగించుటకు నేనుసిద్ధముగానున్నాను–ఇదేఅభిప్రాయాన్ని నేను కొన్నినెలలక్రిందట హైద్రాబాదులోనిహిందూనాయకు లందరికిని పత్రఅద్వారా వెల్లడిచేసియుంటిని. ఈనాటి శ్రీవాక్యాలనుండి బలముపొంది నేనుమరొకమారు ప్రకటించుచున్నాను బాధ్యతాయుత ప్రభుత్వం విషయములో ప్రభుత్వంవారు బీదాలోప్రకటించిన తమ పాలిసీలో ముసల్మానులు సంతృప్తిని పొందినారు–మరియు నరసింగరావుగారితో అంగీకరింపబడినవిషయాలను పరిష్కృతమైనదిగా అంగీకరించుచున్నాము– ఇక మిగిలినట్టిపరిష్కారముచేయవలసినసమస్యలు(అవియుండగనే మాసంభాషణలలో నిర్ణయమైనట్టివే) అట్టివాటివిషయములో హిందువుల పతినిధిలో లేక ప్రతినిధులతో అన్నితేరలలో ఆలోచనచేయుటకు నేను సిద్ధముగానున్నాము.

==

హైదరాబాదు ధరలు

—

తేది ౨౬–౧౧–౪౧ ఫ.
పల్లా ౧కి ౧౨౦ సేర్లచొప్పునధరలన్నీ వ్రాసితిమి.

వియ్యము	పల్లా ౧కి ధర
	రూ ఆ పై
సిరిసోంబ్లు	౨౪ నుండి ౨౫,౨౬౫
సంబర్లు	౨౭ ౦ ౦
ఢిల్లీలొగాలు	౨౪ ౪ ౦
రాంపోగర్లు	౨౨, ౨౨౫
పాన్క్రాం	౨౪ ౭ ౦ కొత్తవి
„	౨౫ ౨౭ పాతవి
అంబ్కటి	౨౨, ౨౨ ౭ ౦ కొత్తవి
„	౨౩ ౭ ౦ ౨౪–౭–౦
కోవామతి	౨౨నుండి ౨౨వరకు
ఇదుములు	౨౨ ౦ ౦
బోనావి	౨౦, ౨౨ వరకు
గోధుమలు	
షర్బతి	౨౭
బస్సి	౨౫ ౭ ౨౪ వరకు
ఐమ్కూరి	౨౨, ౭ ౦ ౨
పోటిరోజా	౨౨, ౨౧
ఎరగోధుమలు	౨౦ ౨౧
తెల్ల జొన్నలు	౧౨, ౧౨ ౪ ౦
పచ్చజొన్నలు	౧౧ ౭ ౦
సజ్జలు	౧౭౫ ౧౭ వరకు
కంపులు,రాగి	౧౩౫ ౧౫
మినుములు	౧౫౫ ౧౬
జాలలు	౧౫ ౦ ౦
పజలు	౧౧, ౧౧౫
పప్పులు	
సెనగ పప్పు	౨౩ ౦ ౦
కంది „	౧౬ ౭ ౦
సెరోపనగ,.	౨౧ ౨౨ ౭ ౦
లంక „	౧౭ ౧ ౦
మినప „	౨౧ ౦ ౦ ౧౩౫
పెసర „	౨౦ ౦ ౦
బెల్లము ౨౧ నుండి ౨౧ ౭ ౦ కొ॥ ౨౦పా॥	
ఉప్పు	౧౨, ౧౧ ౭ ౦
వుల్లిగడ్డ	౧౪నుండి౧౩౫
వనుగు మందిర	౪౫ వరకు కొత్తవి
చక్కెర మణుగు [౪౦ సేర్లు]	
జావా „ „	౧౪ ౦ ౦
బొంబాయి „ „	౧౩ ౧౪ ౦
మద్రాసు „ „	౧౩ ౧౫ ౦
నిజామాబాదు „ „	౧౩ ౧౨ ౦
ఎర్రచక్కెర „ పల్ల	౨౦ ౦ ౦
ఖద్దచక్కెర „ ౪౦ సే.	౧౬ ౧౨ ౦
ఎల్లిగడ్డ మణుము ౧౨ సే.	౫ ౭ ౦
అల్లం „ „	౨
మణుము ౧౨ సే	
కొబ్బరినూనె „	౫ ౧ ౦
కుసుమనూనె „	౫ ౦ ౦
నువ్వులనూనె „	౪ ౪ ౦
వేరుసెనగనూనె „	౪ ౦ ౦
కిరోసీన్ (గ్యాస్) „డబ్బా ౧కి	౪–౧౨–౦
నెయ్యి మణుము ౪౦ సేర్లు	
బిరదు నెయ్యి „	౭౫ ౦ ౦
తెలగానా „	౫౫ ౦ ౦
వనస్పతి డబ్బా ౧కి	౧౧ ౭ ౦
ముదాలు బస్తా „	౧౧ ౦ ౦
సెనగపిండి „	౭ ౪ ౦
పప్పు „	౧౨ ౦ ౦
బంగారు తులం ౧కి	౫౩ ౦ ౦
వెండి ౧౦౦ కు	౭౭ ౪ ౦
„ కు ౧కి	౦౫ ౩ ౫
సవరిన్ ౧కి పాత బా–	౩౩ ౧౨ ౦
మారకం	
పాతిక కల్దార్లు	౧౫ ౧౭ ౬
కల్దారుకు పాతిల	౧౫ ౧౦ ౬

బొంబాయి ధరలు
(నవంబరు ౨౮ వ తేదిన)

	రూ. అ. పై.
గోధుమ ప్రత్తి (ఏప్రిల్–మే వాయిదా)	౨౩౪–౭–౦
ఉమ్రాప్రత్తి (డిసెంబరు–జనవరి వాయిదా)	౨౦౦–౦–౦
„ „ (మార్చివాయిదా)	౧౯౯–౯–౦
(నవంబరు ౨౭ తేదిన)	
వెండి (తయారు) తులాలు౧౦౦కి	౬౩–౦–౯
„ (నవంబరువాయిదా)తు.౧౦౦కి	౬౨–౧౫–౯
„ (డిసెంబరు „) „ „	౬౨–౧౫–౩
బంగారు (తయారు) తులంకి	౪౪–౧౪–౦
„ (నవంబరు వా॥) „ „	౪౪–౩–౦
„ (డిసెంబరు) „ „	౪౪–౧౨–౦

గమనిక:–

ధరలు ఏతేదినంతవరకు సరియైనవిగా తెలుపుచుండును– అయినను ఏమైన పొరపాట్లుండిన వారిని క్షమించుగాక వాణ్యులకోరాను,

విద్యార్థులకు రాధాకృష్ణుని ప్రబోధము

ఆగ్రా విశ్వవిద్యాలయ పట్టప్రదాన సభ

నవంబరు ౨౨వ తేదీన జరిగిన ఆగ్రా విశ్వవిద్యాలయ పట్టప్రదానసభలో కాశీ విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సెలరు సర్ రాధాకృష్ణనుగారిట్లుపన్యసించిరి.

"ప్రపంచసంక్షోభ మంతరించి, న్యాయవర్తన మేర్పడవలెననియు దాస్యవృత్తిరూపతే స్వాతంత్ర్యము లభింపవలెననియు నేను మనమందరము వాంఛించుచున్నారము. కావుననే నేటిపరిస్థితులలో భారతదేశము ఇంగ్లాండు, రష్యా, అమెరికాలపక్షమున చేరియున్నది. ఇప్పటియుద్ధము కేవలము బ్రిటిషువారి సామ్రాజ్యకాంక్షా స్వరూపమేయని కొందరనుచున్నారు. కారణమేమనగా, బ్రిటిషువారు ఈపరిస్థితులలో నష్టుసామగ్రికై ప్రాకులాడుచున్నారే గాని సైనికులయొక్క ఆత్మబలశక్తులను సేకరింపజాలకున్నారు. ఈసంధి స్థానస్థలో సయితము భారతదేశమునకు ప్రజాస్వామ్యసూత్రముల ననువర్తింపజేయ నిచ్ఛగింపకున్నారని కొందరి వాదము. బ్రిటిషువారి పరిపాలనా సంపర్కమున భారతీయులకొక లాభముమాత్రము చేకూరినది. అది, మనలో మొలకెత్తిన స్వాతంత్ర్యకాంక్ష. దానినిక మనహృదయకుహరములనుండి, పెకలించుట సాధ్యాతీతము.

పరాధీనతయనునదియే జాతియొక్క నీతినాశమునకు ముఖ్యచిహ్నము. నేడు జర్మనీకిలొంగిన రాజ్యము పరాధీనత మొన్న మొన్ననిది—కాని మనమో చిరకాలమునుండి పరాధీనులమైయున్నాము—ఇట్టిమనస్థితియతినీచము ౧౭ శతాబ్దములోని టీచ్‌సిజ్ అను పండితుడేమనెను? "అజ్ఞానహామయినదాస్యమువల్ల ప్రజలస్వేచ్ఛాప్రవృత్తి విచ్ఛిన్నమగును—కొంతకాలమునకు దాస్యప్రవృత్తి యానమావకరమనుమాటకూడ లేకుండబోవును. పాలకులే హింసచేసినను ఈదాసులు అలవాటుపడి సహించి ఊరకుందురు అది తమకర్మమని వేదాంతచర్చ చేయుదురు. ఈవిధముగా దాస్యమలవాటుఅయిపోవును" ఇవి టీచ్‌సిజ్ అనిన మాటలు!!

బ్రిటిషుప్రభుత్వముకంటె జర్మనుప్రభుత్వమతి క్రూరమగుటచే బ్రిటిషువారితోకలిసి జర్మనీపై కత్తికట్టవలెనా? మితిమీరకుండగనే బ్రిటిషువారు ఈ ముభారతదేశమునకు చేసినవాగ్దానముల చెల్లించుటుత్తమము. ఎప్పుడో చేయుదుమని వారు అనిర్ణీతముగ త్రోసివేసినకుదురదు. యుద్ధముముగిసినవెంటనే వారాపని నెరవేర్తుమని చెప్పవలెను. నేడువారు జర్మనులను జయించినంతమాత్రమున చాలదు— సాధించినశాంతిని నిలబెట్టుకొనగలిగి యుండవలెను. దేశస్థితి యుద్ధమునకుపూర్వము న్నట్లే యుద్ధానంతరమునగూడ నున్నచో యీ యుద్ధమున వారుపొందిన గ్రవ్య సైన్యనష్టములు ప్రయోజనరహితములని యెంచవలెను. యుద్ధానంతరమున దేశస్థితినికేసుల సేకరింతుల చెప్పుచున్నారు—కాని యవి పరస్పరవైరుధ్యము గలిగియున్నవి.

విద్యావంతులారా! మనశక్తులు చాలసన్నగిల్లియున్నవి—మనలోమనకు చీలికలేర్పడినవి. మన భవిష్యజ్జీవిత పథమేదియో యెరుగనియంధకారమునబడితిమి.

మనదేశనాయకులలో అల్పసంఖ్యాకవర్గ నాయకులుకొందరు భారతభూమిని ముక్కలు ముక్కలు చేయజూచుచున్నారు. అపనియందే తమ నాయకత్వప్రతిష్ఠను నిలుప ప్రయత్నించుచున్నారు. కానినువము మనవిధినిగుర్తెరింగి భారతజాతి యేకమయియుండుటకు ప్రశాంతసుందరమయియుండుటకు ప్రయత్నింపవలెను_భారతదేశము సస్యశ్యామలమై సిరులతో తులదూగునట్లుచేయుగలెను. ఇందులకు మారదృష్టిరహితులగు నాయకత్వము లను మొదలంట పెరికివేయవలెను. కనుక మనము, సాంఘిక సామరస్యమునకై, రాజకీయ స్వాతంత్ర్యమునకై, అర్థపుష్టికై కృషిచేయవలెను—దీనికై ఆత్మనిగ్రహముతో దేశమున ప్రబోధముచేయవలెను— ఆపనికి విశ్వవిద్యాలయములు మనకు సామర్థ్యమునుకలిగించుచున్నవి— మన ప్రయత్నములను మనము సాధించినపుడు మనకు రాబోవు అపజయములకు జంకరాదు_మహోన్నత కార్యసాధనకై పనిచేయుటకు ఈయుగముకంటె వేరుయుగ మింకొకటిలేదు"

మిస్టర్ అమెరీగారి ప్రాతపాట

అమెరీగారు నవంబరు ౧౯వ తేదీన మాంచెస్టరులో ఉపన్యసించుచు భారతదేశమున స్వపరిపాలనపద్ధతి నేర్పాటుచేయువిషయమున మళ్లీ ఇదివరలో అనేకసారులుచెప్పిన ప్రాతఅభిప్రాయాలనే క్రొత్తమాటలతో చెప్పినాడు. బ్రిటిషుపరిపాలకులు "మాగ్నకార్టా" అనుపత్రమువల్ల బ్రిటిషుప్రజలకు వ్యక్తిహక్కులవబడునవి ఏవివచ్చియుండెనో ఆహక్కులనే యిచ్చివారనియు ఇవుడు బ్రిటనులో వందలకొలది ఏండ్లకాలమునగాని పరిపూర్ణతిజెందకుండిన బాధ్యతాయుతస్వాతంత్ర్యము కొద్దిఏండ్లలోనే భారతీయులకు భారతీయరాజనీతివేత్తల సహకారముతో సిద్ధింపచేయుటకు బ్రిటిషుపాలకులు పూనుకొనియున్నారనియు, బ్రిటిషుపాలకులు భారతీయులెంతఅనుమానించుచున్నను, బ్రిటిషుపాలకులు భారతదేశమునందు విశ్వాసమే గలిగియున్నారనియు, కాని భారతీయులలోనే పరస్పరవిశ్వాసము కుదరవలసియున్నదనియు, ఇపుడు బ్రిటిషువారు ప్రజాస్వామిక వ్యవస్థను నిల్పుటకైపోవుచున్నారుగనుక భారతదేశము కోరుచున్నదానిని ఆదేశానికియ్యవలెనని ఘోషించుచున్నవారలు, భారతీయులందరికిని సమ్మతమైనఒకకోరికను సూచించినసంస్థఏదియు ఇపుడులేదను అంశమునుగమనించుటలేదనియు అమెరీగారుచెప్పిరి.

అట్లాంటికువార్తాపత్రము భారతదేశమునకు వర్తింపదని ప్రధానిచర్చిల్ గారనినందున ఆక్షేపించువారలే గాని, భారతదేశవిషయమున బ్రిటిషు విధానము అట్లాంటికుపత్రములోచెప్పినదే అని బ్రిటిషుపాలకులు ప్రకటించుచో, అప్పుడు ఆప్రకటనచాలదని చాలమంది ఆగ్రహపడియుండెడివారలని అమెరీగారుచెప్పిరి. అట్లాంటిక వార్తాపత్రము భారతదేశమునకు వర్తింపజేసినను, భారతదేశములోనిముఖ్యవర్గములు పరస్పరము సమాధానముకుదుర్చుకొనిననేతప్ప సమస్యపరిష్కారముకాజాలదుకదాయని అమెరీగారాక్షేపించిరి—

భారతదేశములో జాతిమతాదిక్యతభేదములెన్నియున్నను వాటినన్నిటిని ఏకముగబంధించు సూత్రమొకటియున్నదనియు లేకున్నను దానిని కనిపెట్టుటవసరమనియు అమెరీగారనిరి— అట్టిపని భారతీయనాయకులు చేయజాలనివారని కానను కొనునుకాబట్టి భారతదేశానికి సంపూర్ణస్వపరిపాలనము సిద్ధించకుండ ఏదోయొకఅతివాదివర్గముఏదోయొక్క చిన్నవిషయమున వివాదముపెట్టుకొని ఎంతకాలమనిన అంతకాలము అటంకపెట్టలేరనియు, ప్రధానములైనఅంశములనుగురించి ప్రధానములైనవర్గములు సమాధానపడినచో, తక్కినవిశేషాంశములవిషయమున ఎట్టిచిక్కులును ఉండజాలవనియుచెప్పిరి, తుదకువారు "డొమినియన్ స్టేటసుగానీ మరేరాజకీయస్థితిగానీ బిరుదునిచ్చినచ్చినట్లు ఇచ్చెడివస్తువుకాదనియు, అదిసిద్ధించినచో దానినిపోకుండ నిల్పుకొనగలశక్తిఉన్నంతనే సిద్ధించెడివ్యవస్థ. అందుకుదేశములో అనేకసంఖ్యాకులకు తగినశారీరకబలము, మానసికశక్తి ఉండుటఅవసరము" అనిచెప్పి సమస్యనుతేల్చివేసిరి,

భారత దేశంనుండి చాలదగ్గరనుండు శత్రుస్థానానికి దూరము

భారతశాసనసభ రెండవ శాఖయగు కౌన్సిల్ ఆఫ్‌స్టేటులో పార్కర్ అనువారడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చుచు ప్రధానసేనానిపక్షమున విలియంస్‌అను సైనికశాఖకుచెందిన ఒకఅధికారి భారతదేశములో ఏపట్టణమునకుగాని సమీపతమమైన జర్మనువిమానస్థానమునుండిగాని, జర్మనులవశములోనుండు విమానస్థానమునుండిగాని బాంబులువేయుటకు విమానమురావలెననిన ౨౦౦౦ మైళ్ళ దూరము రావలసియుండుననిరి. జర్మను బాంబువిమానము ౩౦౦౦ మైళ్ళదూరము ఎగరగల్గియుండినట్లు ఇండియా ప్రభుత్వమువారికి తెలిసియున్నదనిరి ఇక అన్నిటిలోకి సమీపతమమైన జపానీయ విమానస్థానమునుండి గాని, జపానీయాధికారముసాగు విమానస్థానమునుండి గాని కలకత్తాకు ఒకబాంబరు విమానము వచ్చుటకు ౧౫౦౦ మైళ్లు రావలసియుండుననిరి. జర్మనీయ విమానస్థానమునుండి బొంబాయికి ౨౭౦౦ మైళ్ళును, ఢిల్లీకి ౨౩౦౦ మైళ్ళును దూరమనిరి—

హిందూస్థానంలో చాలా హిట్లర్లు ఉన్నారు

అఖిలభారత స్టేట్ కౌన్సిల్ సభ్యులును హైద్రాబాదు రాష్ట్రములో రాజ్యాంగ సంస్కరణములకొరకై ప్రత్యేకాధికారిగా నిర్ణయింపబడినవారును అయిన సర్ మహమ్మద్‌యాఖూబుగారు గతవారం ఢిల్లీలో జరిగిన కౌన్సిల్‌ఆఫ్‌స్టేటు సభలో ఇట్లు మాట్లాడినారు.

"అట్లాంటిక్ చార్టర్ అను పేరుపొందిన (రూజ్వెల్టు చర్చిల్ ప్రకటన) పత్రములోని ప్రజారాజ్య పద్ధతినిగురించిన చర్చ గలదు—అది హిందూస్థానానికి పనికిరాదు—గాని సొంతఅభిప్రాయమేమంటే- ప్రపంచంలోని ఏభాగానికినూ దాపరిజారాజ్యపద్ధతి పనికిరాదు"

(ఈవాక్యాలువిని సభ్యులందరూ ఓ సభ్యుడిట్లు అడ్డపడాలు వేసినాడు)

"అయితే తాము నాజీప్రభుత్వాన్ని పసందుచేసేవారేమో? అంతేనా!" (అందరూ నవ్వినారు)

(మన సర్ మహమ్మదుయాఖూబ్‌గారు దాన్ని అందుకొని యీవిధంగా జవాబిచ్చినారు)

"జర్మనీలో ఒకహిట్లర్ మాత్రమేఉన్నాడు—కాని ఈమనదేశములో ఎంతోమంది హిట్లరులున్నారు. నేనుహిట్లర్లనందరిని అపహ్యదృష్టిలో చూస్తాను" (మరల అందరూ నవ్వినారు)

విందుకు దయ్యము వచ్చుట

అస్సాం రాష్ట్రములో పాలోక్చాలో అబ్దుల్‌ఘనీ సర్కార్ అనువతడు ౧౨ఏండ్లక్రింద మరణించెను, ఇటీవల అతనిభార్య కుమారుడు సాయంకాలము భోజనము చేయుచుండగా పెట్టెయందు అమృతునిరూపము కనిపించెను—పైగా ఆరూపము నోటినుండి "మీరు ఇరువురు విందులు గుడుచుచుండగా నాకు ఏమిరోజులనుండి ఆహారములేకుండాఉన్నదని వాక్కు—వినిపించెను తల్లి, కుమారుడు భయపడి కేకలువేయగా, ఆరూపము ఆదృశ్యమయ్యెను. అపుడు ఇంటివద్ద లేకుండిన అబ్దుల్‌గఫ్ఫార్ అనువారల బంధువు ఇంటికివచ్చి నతర్వాత ఇంటిలోజరిగిన సమాచారము అతనికి తెలియజేయబడెను. ఆరోజంతయు వాడు ఆ గ్రామమంతయు అమృతునిరూపముకొరకై వెదకెనుగాని కనిపించలేదు. మరునాటి సాయంకాలము మిలాదుషరీఫ్ జరుపబడెను. ఆసందర్భమున గ్రామములోనివారలు విందుకు పిలిపించబడిరి- విందుఅయినతర్వాత ఒకతేనుపుశబ్దము అందరికిని వినిపించుటయేగాక నాఆకలి పూర్తిగా తీరినది అని అబ్దుల్‌ఘనీసర్కార్ యొక్క స్వరములోని మాటలు వినిపించినవి,

ఆంధ్రనాటక కళాపరిషత్తు ౧౧వ సమావేశము

మదరాసు

నవ్యకార్యకలాపము, నవ్యోత్సాహము

పైపరిషత్తు సమావేశసందర్భములో ఇదివరలో ప్రకటించిన ప్రదర్శనాలేగాక మద్రాసుసంఘ జనీరింగు కళాశాలాంధ్రవిద్యార్థిసంఘంవారు 'ఎప్పుడూఇంతే' స్కూల్ ఆఫ్ ఆర్ట్సులలో ఆంధ్రవిద్యార్థులు "నేపథ్యము" యల్_ఐ-యమ్_స్కూల్ విద్యార్థులు"ఫాజహాన్"అనే ఏకాంకనాటకాలనుప్రదర్శించాలని కృషి చేస్తున్నారు.

ఆంధ్రనాటకకళాపరిషత్తు ఈసంవత్సరం నూతన కార్యక్రమంతో, ప్రత్యేకప్రాభవంతో నిర్మాణబద్ధమైనవ్యాప థాలలో పోవలసియున్నది. ఆంధ్రాభ్యుదయం పలుముఖాలవిజృంభించి ఆంధ్రపుత్రులప్రత్యేకత సవిశిష్య రూపతినందవలసినఘడి వలిచి.

కాన పరిషత్తును ఆంధ్రసోదరులందరు తప్పకుండావచ్చి ఆంధ్రకళామతల్లికి నూతనోజ్జీవనము కలిగింతురుగాకయని కోరుచున్నాను,

భవదీయుడు
కొత్తపల్లిలక్ష్మయ్య
కార్యదర్శి

పిల్లీ పెళ్లీ

౨ వ పేజీ తరువాయి

వచ్చులో నిమగ్నుడైనాడు. తలుపుతట్టింది. తలుపుతీసి ఎదుర్గాగా వీడుకుసూ — ఇట్లా వచ్చావు” అన్నాడు మాట్లాడు దామన్నా పెకలించిమాట రాకపోటితో, “మీ దర్శనానికిమిమ్మల్ని ప్రార్థించటానికి వచ్చింది” అన్నది

“ఎందుకు” అన్నాడు, ఆవేశంతో

“నాహృదయకుసుమాన్ని మీకు అర్పించాను నాకు [illegible] ఒకమాలలో కంఠాకి మాల గా లేకనిపెట్టుకుర్కొంది గర్వ (మా టలేదు) అంద మాలాన కృశించపోతున్నా ను నిద్రపట్టక యిలావచ్చాను అన్నది, విచారంతో

“ఏం ధరవాలేదు” అన్నాడు

ఆశాపూరితమైన ఆమె నేత్రాలనుండి అశ్రుధారలు కారుతున్నాయి ఆమెహృదయములో తెంపుచేరులు పెట్టి కలియుతిప్పినట్లు గాఉంది మనోహరం దగ్గరకుచేరదీసి “ఏమిటో కుసుమా నీకొచ్చినవుఖంతేమ అలవు కొంట్టి ధైర్యంగా ఉండలేకపోయావు' అని చెక్కిళ్ళమీదుగా కారే ఆశ్రు ధారలను తుడిచి — “నిన్ను పెండ్లి వివాహం [illegible]

[illegible]

రహస్యముగా

కమ్యూనిస్టుల ప్రచారము

కమ్యూనిస్టులకు శిక్షలు

మదరాసురాష్ట్రపుపోలీసులు ఆరాష్ట్రమందు ప్రసిద్ధుడైన డాక్టర్ సుబ్బరాయన్ కుమారుడగు కుమారమంగళము మున్నగువారలను కొందరిని కమ్యూనిస్టు పార్టీ గాని వారలను అనుకానము కొడి పెంబరు ౧౯౪౦ వ్రాసిన అరెస్టుచేసి ౧౧-౧౦ నెలల దినాంతములోనుంచి వారలపై అభియోగము తయారుచేసి న్యాయస్థానమందు ప్రవేశ పెట్టిరి మదరాసు రాజధాని ప్రెసిడెన్సీ మేజిస్ట్రీటుఅగు వి హనుమంతరావుగారి సమక్షమున దానివిచారణపోయి నమార్చి ౧౦-౧౯౪ నాటినుండి ౭ నెలలు జరిగెను ఈవిచారణలో ౩౬మంది సాక్షులు విచారించబడిరి [illegible] అభియోగమును [illegible] చుటకై [illegible] విచారణ పూర్తియైనతర్వాత మేజిస్ట్రేటుగారు ఈనవంబరు ౧౯౪౧ లోన తీర్పునిచ్చిరి ఈతీర్పుఒక వదపేజీలపొడవున్నది

ఈతీర్పునందు మేజిస్ట్రేటుగారు విచారణవల్ల తమకు తెలిసిన అంశములను కొన్నిటిని తెలిపిరి భారతదేశములో ఒకకమ్యూనిస్టు పార్టీయున్నది దాని కార్యసరళి ప్రమాదకరము బొంబాయిలో ఎ [illegible]

[illegible]

ముంటుటచే వారలనుఇప్పుడు ప్రభుత్వముపై [illegible] [illegible] మేజిస్ట్రేటుగారు కుమారమంగళము నకు ౩½ [illegible] కఠిన కారాగారవాసశిక్షయు రూ ౫౦౦ల జుర్మానాయు, సుబ్రహ్మణ్యశర్మకు ౩½ ఏండ్ల కఠిన కారాగారవాసశిక్షయు, హనుమంతరావుకు [illegible] సుబ్రహ్మణ్యనకు ౩ ఏండ్ల కఠిన కారాగారవాసశిక్షయు, రామమూర్తికి ౨ ఏండ్ల కఠిన కారాగారవాసశిక్షయు [illegible] రావుకు ౨½ కఠిన కారాగారవాసశిక్షయు విధించిరి

తీర్పు వినుటకు [illegible] కుమారమంగళం గారికి [illegible] చాలమంది ప్రేక్షకులును, [illegible] వచ్చియుండిరి

—

బ్రిటిషు సేనలో భారతీయులసంఖ్య

బ్రిటిషు సేనలో ౨౦ లక్షల మంది భారతీయు [illegible] బ్రిటిషు నావికా [illegible] [illegible]

—

[illegible] విరమణ

[illegible]

ఒరిస్సాలో మంత్రివర్గపు ఏర్పాటు

ఒరిస్సారాష్ట్రములో [illegible] [illegible] ఇప్పుడుదద్దుచేసి వారు పర్లాకిమిడిరాజా గారిని గవర్నరుగారు మంత్రివర్గము నేర్పాటుచేయుగోరినారు పర్లాకిమిడిరాజాగారు పండిత గోదావరిమిశ్ర గారిని, అబ్దుస్ సోబాన్ ఖాన్ గారిని తనతోడిమంత్రులుగా గవర్నరు గారికి తెలిపినారు వారలు నవంబరు ౨౪ తేదీన రాజభక్తి ప్రమాణములుచేసిమంత్రులఅధికారములను స్వీకరించిరి ఇప్పుడుగవర్నరుగారి అడ్వైజరులుగా ఉన్న వారు అస్థానమునుండితప్పించబడినారు —

—

మాస్కోపై జర్మనువిమానాలదాడిశబ్దపు బ్రాడ్ కాస్టు

నవంబరు ౨౨ వ తేదిఉదయమున మాస్కోపై జర్మను విమానాలు దాడిజరిపినపుడు బాంబులపడుచుండినశబ్దమును గగనములవిమానధ్వంసకశతఘ్నులనుండి అపుడు పేల్చబడిన ఫిరంగులశబ్దములును బ్రాడ్ కాస్టు చేయబడినవి అవిలండను నగరములో వినిపించినవి — ఒక జర్మనువిమానము క్రిందకూల్చబడినది.

—

[illegible] సంఘంలో నేటికీనీజరుగుతున్న విమనోహరము” అన్నది —

అప్పుడునుసూ! నీవుఏవిధమైన బెంగపెట్టుకోవద్దు రేపేమదరాసుపోదాము అక్కడనన్ను పెండ్లి అన్నాడు

సరే అంటే సరేఅనుకున్నాను మర్నాడు కుసుమ మనోహరుడు [illegible]

Golkonda Patrika

Volu 16 — No 58 | Published on every Monday and Thursday Hyderabad Dn. | 1—12—1941

ఉస్మానియాపీఠ విద్యార్థులకు సుబోధ

మ. ఘు. వ. నిజాంగారిలేఖ

మ-ఘు-వ-నిజాంగారు ౨౨-౧౧ నాటి సుదినమునందు పరీక్షాభవనములో ఈక్రిందివిధముగా వ్రాసియున్నారు.

"మా అభిప్రాయములో విద్యార్థులు విద్యనేర్చుకాలములో రాజ్యముయొక్క రాజకీయకార్యములు (అనగా పాలిటిక్సు)లో పాల్గొనుట తగినదికాదు, అవి శాస్త్రములోనివాటికి సంబంధించినను—ఇట్టివిషయాలు కఠినమైనవి, అవి వారి దృష్టికిరాకపోలేదు, వీటిని గమనించుచు విద్యార్థులాచరించుకొనుట సిద్ధమే యనగా వీటిని గాని ప్రారంభించుటకు పూర్వము దాని సాధక బాధకములను బాగాపరిశీలించి తప్పటడుగులు వేయకుండవలెను. అయితే ఇంతమాత్రముసంభవమగును వారు తమవిద్యను పూర్తిచేసికొన్నతర్వాత తమకర్తవ్యనిర్ణయమును చేసి అట్టివిషయాలలో పాల్గొనవచ్చును. అప్పుడుకూడా శ్రద్ధ, చురుకుదనము, తెలివినిపెంపొందించుకొనవలెను. ప్రపంచవిజ్ఞానములయొక్క ఆలోచనాపరులయొక్క యుపబోధ యుక్తమే—అనగా వాడుకచెప్పుచున్నది సర్వమైనరాజకీయములు (పార్టీపాలిటిక్సు) ఆయితేపర్యాలేదు. కానివారిప్రవర్తనయు దానిస్వభావము వారలుపోవుదురు. బాగాఆలోచించి చెప్పవలసివుండును. ఇదిముఖ్యము. ఈవారి పోవనుమట నిజముగా సులభముగా పనికాదు. పైగా బాలురకు పైపనివి వసంతము గానిదే వసయుపోవునట్లు ప్రకాశింపజేయుదని వారు తెలుసుకోవలెను. మరియు వివిధమైన పూలు తమరంగునుమార్చుచుండు వనములో సౌందర్యము పూర్తిగా తెలియుటకు ఎవ్వరును దానినిమాపలేరు. ఇవన్నియు ప్రకృతిదయచేత లభించునట్టివి.

యుద్ధవార్తలు

మొదటిపేజీతరువాయి

దక్షిణ అమెరికాలో బ్రిటిషుప్రక్క—కన్యయా నాటిపుసరిచున్నది, ఇంగ్లండులో వచ్చినవారికి ఒకభాగము నికోలసి పెర్రిచి ప్రభుత్వమునకు ఒకభాగము బ్రిటిషువారికి ఒకభాగము చెందును- అందులో వచ్చినవారిభాగము రు సుదీవారలో బాల్టిటురు చేపడకున్నవి. అట్లాంటికు యుద్ధమునకు అవసరమగు అల్యూమినియం కనుగొనవలెను అమెరికాసంయుక్తరాజ్యమువారికి కావలసినబాక్సైటు నేటికి ఆ పార్టు సుడచ్చినాయని వాపుండిపోయినది. ఇటీవలవిచీలోనిఫ్రెంచి ప్రభుత్వము జర్మనీకి లోబడినది—కనుక జర్మనులు ఫ్రెంచి గయానా కూడ వశపరచుకొని, కాని పశ్చిమందు వచ్చిన దానికి మార్గముచూపుచున్నారు. ప్రమాదములో వచ్చినారు బ్రిటిషునుండి దానిరక్షణకై తమసేనను కొంతపంపించినారు. అదియువారు బ్రెజిలువారిని అమెరికావారినికూడ సహాయముకోరినారు. అటులను రాజ్యాలవారుకూడ సహాయము చేయుటకు ఒప్పుకొన్నారు. అమెరికాసేనలు అక్కడికి పంపబడినవి. అమెరికావారు గ్యానాలో (ఫ్రెంచి గయానా, మార్టినిక్కు—మొదలైనవి) మిగులుకొనగలరని అమెరికా సమాచారమును మొన్ననే చెప్పినారు.

కమ్యూనిస్టు వ్యతిరేకవర్గము

బెర్లినులో స్పెయిను, హంగేరియా, ఫిన్లెండు మున్నగు (జర్మనుపక్షపు) రాజ్యాల ప్రతినిధులు చేరి కమ్యూనిస్టుల ప్రచారము ప్రపంచమునవిజృంభించకుండ ప్రతిరోధించుటకు ఇదివరలో నొక సంధిపత్రమును చేసికొనియున్న ఒడంబడికను మరియైదేండ్లు పెంచుటకు నిర్ణయించినారట. ఈపత్రమునకుపచ్చిన ప్రతినిధులకుచేసినవిందులో ఉపన్యసించుచు జర్మనీ ప్రభుత్వ విదేశాంగమంత్రి రిబ్బెన్ ట్రాప్ గారు నవంబరు ౨౫-న తేదిన చెప్పుచుండగా, జపానును తీసికొనిను, జర్మనుపక్షబలములకు అమెరికా బ్రిటనులబలములు కలిసి తులతూగజాలవనియు. జర్మనీవారి ప్రధానసేనను, విమానములను యుద్ధనౌకలను బ్రిటనుపైకి దండయాత్రకు పంపినప్పుడు బ్రిటనుకు అపజయము తప్పదనియు, యూరపులో జర్మనీవశములోనుండు రాజ్యాలకు జర్మనీ పైసరుకు ఏర్పాటుచేయు అనుబుద్ధియే లేదనియు, ఒకవేళప్పుడు జర్మనుటాంకులు బాంబు విమానములను ఆతిరుగుబాటును అణచగలవనియు చెప్పిరి.

స్వతంత్ర ఫ్రెంచి సంస్థ

డీగాలుగారి ఆజమాయిషీయందు ఫ్రీఫ్రెంచి రాజ్యము జర్మనులవశములోనుండి విమోచనచేయుటకై ఏర్పడినది. దీనిని బ్రిటిషుమిత్రకూటమిగా పక్షమునచేరి స్వాతంత్ర్యమునకై పోరాడనిశ్చయించిన ఫ్రెంచిప్రజలెక్కువమంది. వారలందరికిని ప్రతినిధియని బ్రిటిషు ప్రభుత్వమువారు అంగీకరించనిశ్చయించినట్లు బ్రిటిషువిదేశాంగమంత్రి ఈడెనుగారు బ్రిటిషుపార్లమెంటు కామన్సుసభలో నవంబరు ౨౬-న తేదిన ప్రకటించినారు— రూ

కాంగ్రెసువిధానములో మార్పు

కాంగ్రెసు శాసనసభలలో కార్యములనుమట్టుకు ట్లోకేపట్టిలేదని గాంధిమహాత్ముడు ఇదివరలో నాయకులతో సంభాషించినతర్వాత ప్రకటించియుండెనుగదా. కాని రాజగోపాలాచారిగారు ఆతర్వాత భూలాభాయిదేశాయి,మున్నగు ఆనేక కాంగ్రెసునాయకులతో మరలసంభాషించినారు— దేశాయిగారును, ఆచారిగారును మరలవచ్చి మహాత్మునితో మాట్లాడినారు— అందుపై ఇప్పుడు మహాత్ముడు రాజకీయఖైదీలుంచకబడినచో కాంగ్రెసువిధానములో మార్పు విషయమై ఆలోచింపవచ్చునని, కాంగ్రెసు పరిషత్తు నాహ్వానించుటకు అంగీకరించినట్లు తెలియుచున్నది. అపరిషత్తు యున్నకాంగ్రెసుకార్యకర్తలెందర్నుయున్న రాజకీయఖైదీలు దుకాణాలకు పోవుటచే సహాయనిరాకరణమునకుపెట్టి పట్టాభిగారు కూడ నవంబరు౨౫వ తేదిన తెలిపినారు— కాంగ్రెసు విధానములో మార్పుచేయువిషయమున కాంగ్రెసు అగ్రనాయకులలో, జవహర్లాలు గారితోను సంభాషణలు పూర్తియైనతర్వాతగాని ఏదియు నిశ్చితము కాదనినారు.

త్యాబ్జిగారు ఈకమిటీకి ఆహ్వానించగా, కాంగ్రెసుపక్షమున పనిచేయుటకు సమితులోనుండి కొంతభాగము మార్పించుటకు ఆమోదము తెలిపినారు.

ఈడీగాలు పక్షమునచేరి ఇప్పుడు సిరియాలో అపకృపడిలిగేటు జనరలుగానున్న జెనరల్ కాట్రూగారు నవంబరు ౨౬-న తేదిన లెబనాను స్వతంత్రరాజ్యమని ప్రకటించినారు— ఆ యుద్ధముగియువరకు ఈరాజ్యము శత్రువుల నుండి రక్షించుభారము బ్రిటిషుమిత్రమండలివారిపై నుండునట,

అబిసీనియాకు స్వాతంత్ర్యము

అబిసీనియాను స్వతంత్రరాజ్యముగ చేయువిషయములో ఇప్పుడు అబిసీనియాచక్రవర్తి ప్రతినిధులు బ్రిటిషుప్రభుత్వముతో ఒక ఒడంబడికను సుదుర్చుకొనుటకై సంభాషణలు జరుపుచున్నారు.

పెట్రోలుని షేధము

పెట్రోలియం సంబంధములైన సామగ్రులను జపానుగాని స్పెయినుకుగాని స్పెయినువారి రాజ్యాలకుగాని, ఫ్రెంచిమొరాకోకుగాని, టాంజియర్సుకుగాని పంపుటకు లైసెన్సులిచ్చుట అమెరికాప్రభుత్వమువారు ఆపివేసినారు.

తుర్కీఓడలు

నల్లసముద్రంలో ఇదివరలో తుర్కీ ఓడఒకటి ఎవరిచేతనో టార్పెడో చేయబడినందువల్ల తుర్కీవారు తమ ఓడలు నల్లసముద్రములోకి పోరాదని నిషేధమువిధించినారు.

గోలకొండ డైరీలు

౧౯౪౧ స. గోలకొండ డైరీలు ప్రతులను మేము అమ్మకమునకు ప్రత్యేకించిపెట్టుకొనియుంటిమి. కాని పలువురు చాలా తొందరపెట్టుటచేత మేము ౩౦ డైరీలను అమ్మదలచినాము. కావలసినవారు వెంటనే వ్రాసితెప్పించుకొనగలరు. క్యాష్ తో మాత్రమే దొరకును. వెల ౧ రూపాయి.

మేనేజరు. గోలకొండ పత్రిక

సంగ్రహవార్తలు

రాజమండ్రివద్ద గోదావరిలో ఒకపడవ మునిగెను, దానిమూలాన కొందరు మునిగిపోయిరి— ౨౦౦౦రూ॥ విలువగలద్రవ్యముకూడ నష్టమయ్యెను— ... ...

హిందూస్థాన్ టైమ్సుపత్రికా సంపాదకులను మహాత్మగాంధీగారి చిన్నకుమారులునగు దేవదాసు గాంధీగారిపై మానవప్టుఅభియోగము అలహాబాదు హైకోర్టులోజరిగి అతనికి జరిమానా విధించిరి. అతడుజరిమానా ఇచ్చుటకునిరాకరించి జైలుకేగెను—

... ...

ఒరిస్సాలో క్రొత్తగావేర్పడినమంత్రివర్గమును గురించి బాబూ రాజేంద్రప్రసాదుగారిట్లుతెలియజేసినారు. "కాంగ్రెసుఅభ్యర్థులుగానిలిచిన వారందరును అవసరమైనప్పుడు తమసభ్యత్వములనువదలుకొనుటకు వదలుకుండునూ అని ప్రతిజ్ఞాపత్రముల ప్రమాణపత్రములనుఇచ్చియుండిరి. ఒరిస్సాలోని గోదావరిమిశ్రాగారును మరికొందరు కాంగ్రెసుసభ్యులును శాసనసభభంగముగా కాంగ్రెసుఆజ్ఞకు విరుద్ధముగా మంత్రాంగములో చేరినారు. కావునవారిప్పుడు కాంగ్రెసుఅభ్యర్థులుగా పరిగణింపబడరాదు. వారుతమసభ్యత్వమునకు స్వస్తిచెప్పి మరలప్రజలవోట్లచేత సభ్యత్వమునుపొందవలెను. అట్లుమరల ఎన్నికలను గెలిచినచో దేశమువారిచర్యను ఒప్పుకొనునోలేదో నిశ్చయముకాగలదు—ఇటీవలజరిగినకౌన్సిలు నికి— సీ—పీ— నూపాలో ఎన్నికలు జరిగినప్పుడు కాంగ్రెసుఅభ్యర్థియేగెలిచెను— దాన్నిబట్టికాంగ్రెసువారిపలుకుబడి తగ్గినమాత్రమున్నా లోపములేదని నిశ్చయమయియున్నది—

జర్మనుఓడ ముంచబడుట

అట్లాంటిక్ సముద్రములో ఇటీవల రెండు కనడావారిఓడలు ఒక జర్మను సబ్ మెరైనును ముంచివేసినట్లువార్తవచ్చినది.

మ-ఘు-వ-వారు బహద్దరుయార్జంగును బహుమానమిచ్చిరి

మ-ఘు-వ-నిజాంగారు ౧౧-నాటినాడు నవాబు బహద్దరుయార్జంగు బహద్దరుగారికి దర్శనమిచ్చి వారితో ఒకటిన్నరగంటమాట్లాడి ఫర్మానుద్వారా అతనిప్రభుభక్తి విశ్వాసముల చాలా కొనియాడినారు బంగారుచేతికడ్డీ, మెడగుండీలపై పచ్చరాళ్ళతో తాపించినవాటిని అతనికిబహుమానముగా ఇచ్చిరి. నవాబుగారును తమభార్యయును తమజాగీరులోవున్నందున ప్రత్యేకముగా ఒకమోటారులో అదేదినము వారియంత్రము తీసుకొనిపోయి వారి జాగీరుకురకు పంపిముట్టచెప్పించిరి.

పరోపకరికి బహుమానము

హార్యీలబ్దుల్ హసన్ సయ్యదలీ అడ్వకేటుగారికొరకు— శీవాదికేసములు మ-ఘు-వ-నిజాంప్రభువుగారు చాలాకొనియాడి వారికిని బంగారుపచ్చల గుండీలను బహూకరించిరి. అందుపై అడ్వకేటుగారు మ-ఘు-వ-వారికి తమవజరానాను సమర్పించుకున్నారు.

ఆంధ్ర మహాసభాధ్యక్షుల వారి పర్యటన

హైదరాబాదు ౨౭-౧౧

౧౦-౧-౧౧ న తేదికరీంనారిట్లు తెలుపుచున్నారు

నిజాంరాష్ట్ర ఆంధ్రమహాసభాధ్యక్షులగు శ్రీ రావినారాయణరెడ్డిగారు, ౩ బహిమన్ ౧౩౫౧ శనివారమునాడు నిజామాబాదుజిల్లా పర్యటనకై బయలుదేర నిశ్చయించినారు— ౮ బహమన్ ౧౩౫౧వరకు జిల్లాపర్యటనము ముగించుకొని ౯ బహమన్ ౧౩౫౧ జరుగనున్న ఆంధ్రమహాసభ కార్యకారిణీసభ అధ్యక్షతవహించుటకు తిరిగి హైదరాబాదుకు విచ్చేయుదురు.

రాం-౨౫౦౦రూ॥ హైదరాబాదులోని నిజాంస్టేటు రైల్వేవారు రైల్వేవిమాననిధినుండి బ్రిటిషుప్రభుత్వమునకు పంపినారు— పైమొత్తమునుండి ౫౦౦౦పౌనులు. ఒక యుద్ధవిమానమును కొనుటకు వినియోగింతురు.

కొల్హాపూరు సంస్థాన ఖైదీల విమోచన

నవంబరు౨౫న తేదిన కొల్హాపూరు మహారాజాగారి శ్రీశ్రీవారి ౩ పట్టాభిషేకోత్సవ సందర్భమున, ఆసంస్థాన ప్రభుత్వమువారు ఆసంస్థాన ప్రజాపరిషత్తు (రాజ్యప్రజామండలము) గుర్తించియు, ఇదివరకు గాంధీ ప్రజాసంఘమును గురించియు అది శాసనవిరుద్ధమని పూర్వము చేసియుండిన నిషేధమును తొలగించివేసినారు. కొల్హాపూరు కేంద్రకారాగారమునుండి ౧౧౨ మంది ఖైదీలను వదలివేసినారు— ఒక్కచీఫ్ సాహెబ్ గారినుండ కొందరు ఖైదీలను వదలివారు.

ప్రాథమికస్వత్వములకై మైసూరు కాంగ్రెసు యత్నము

అఖిలమైసూరు కాంగ్రెసు పరిషత్తు నవంబరు ౨౨వ తేదీసాయంకాలము సిద్ధయ్యగారి అధ్యక్షతన సమావేశమైనపుడు దాసప్పఅనువారు ఈక్రిందివిధంగా ఒకతీర్మానమును ప్రవేశపెట్టిరి:—

"ఎన్నికలలో అధికారులు జోక్యము కలిగించుకొనుటయు, అభ్యర్థులుతామ అభ్యర్థులముగా నిలిచినారని తెలుపుటకు పంపించినపత్రములను నిరాకరించుట, న్యాయ్యములైనసభలు జేసికొందు కుబాధించుట, నిషేధాజ్ఞలు ప్రవాసముంపుట మున్నగునట్టిచర్యలచే పౌరుల ప్రాథమికస్వత్వములనుకూడ అటంకపెట్టుట—వీటినిగురించి అనేకములైన మొఱలు జ్ఞాపకమున్నవి తుదకు మైసూరు కాంగ్రెసుఅధ్యక్షుని మైసూరునగరంలోనికి రాకుండ నిషేధించుటయు, తరువాత వారిని మైసూరుప్రజాసంరక్షణ శాసనమునసనుసరించి అరెస్టు చేయుటయుకూడ జరిగినది— ఇవంతయు ఈసభవారు గమనించినారు—యుద్ధంవల్ల ప్రభుత్వమువారికి ఇబ్బంది లేదన్న సంగతియుకూడ ఈసభవారికి తెలియును—కావున ఘనతవహించిన మహారాజాగారి ఛత్రఛాయక్రింద సంపూర్ణ బాధ్యతాయుతప్రభుత్వము నేర్పాటుచేయవలెనని కోరికను అపియుంచుకొనవచ్చును—కాని ప్రజలకు అనేక అన్యాయములుజరుగుచుండుటయు. పౌరుల ప్రాథమికస్వత్వముల కొట కములు కలిగించబడుచుండుటయు, ఇందువల్ల కాంగ్రెసు అహింసామార్గముగా ప్రజలకు రాజకీయప్రబోధముకలిగించుట మొదలగు న్యాయ్యమైన సాధారణకార్యములను చేసికొనకుండపోవుటయు చూచుచు కాంగ్రెసు ఊరకుండజాలదు-కావున ఈ సభవారు ప్రజలకు జరుగుచున్న అన్యాయములను తొలగించుటకున్ను, సాధారణమైన పౌరస్వత్వపు హక్కులను అనుభవమునకు ఆటంకము కలిగించునట్టి ఆటంకములు లేకుండచేయుటకును. అవిధముచే ఇప్పుడు దేశమందు వ్యాపించియున్న అసంతృప్తి సాధ్యమైనంతవరకు తొలగించబడుటకును అధ్యక్షులవారు ప్రభుత్వమువారివద్దకుపోయి మాట్లాడవలసినదని కోరుటయైనది"

ఈతీర్మానమునకు అనేకములైన సవరణలు ప్రతిపాదించబడినవి. కాని చర్చాంతమున పూర్తియైనతర్వాత ఓట్లు తీసికొనగా సవరణలలో కొన్ని ఓడిపోయెను' తక్కినవి ఓటుసమయమున కుముందు ఉపసంహరించుకొనబడెను అందువల్ల అసలుతీర్మానమే నెగ్గినది.

ఆంధ్రరాష్ట్రకథ

ఆంధ్రరాష్ట్రముసుగురించి మనదామగనర్ని ఇండియామంత్రిగారికి నాసెనని ప్రకాశంపంతులు గారు విశాఖపట్టణంలోజరిగిన ఆంధ్రమహాసభలో చెప్పినసంగతి పౌరపాటుమాటయైయుండునని ఢిల్లీలోని 'హిందూ' పత్రికయొక్క విలేఖరి నవంబరు౨౪వతేదినాటివార్తలో అపత్రికకు వ్రాయగా ప్రకాశంపంతులుగారు తనమాటలో పొరపాటేమియులేదనియు దానికిమెప్ప్ ... అదాన్ను న్నందువల్లనే తానట్లుచెప్పితి ననియు అపత్రికకు పంపెను ...



చిత్రము మొదటినుండి చివరవరకున్నూ!
కొమ్మిన్ని క్రొత్తమగు పాటలు క్రొత్తమగు సంగీతమును
విను ఆనందమును పొందగలరు.!!!

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn. Editor S. Prathapa Reddy B. A. B. L.